సంపుటి : 9
సంచిక : 288
శనివారం
11 జూలై 2026
పేజీలు : 12
వెల : 2/-

E-PAPER

# విశ్వవాయిస్

10 YEARS CELEBRATING

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY.

SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT

CERCULATED AT : • WEST GODAVARI • VISAKHAPATNAM • SRIKAKULAM • VIJAYANAGARAM • VIJAYAWADA • HYDERABAD • BANGLORE • CHENNAI, • DELHI • MUMBAI • TIRUPATHI • ANANTAPUR • GUNTUR • KADAPA • KHAMMAM • KARIMNAGAR • KURNOOL • NELLORE • NIZAMABAD • ONGOLE

విశ్వవాయిస్
వార్తా ప్రపంచం ఇప్పుడు మీ చేతుల్లో!
ఈ-పేపర్ కోసం వెంటనే స్కాన్ చేయండి!
వెంటనే స్కాన్ చేయండి!
ఇప్పుడే చదవండి!
Contact For Ads:
7579339999

ఉపా చట్టాన్ని అపహాస్యం చేశారంటూ

## మాజీ మంత్రి కొడాలి నానిపై ఫిర్యాదు



**విజయవాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** మాజీ మంత్రి, వైకాపా నేత కొడాలి నానిపై తెదేపా నేతలు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌పై అసభ్య దూషణలు, మత విద్వేషాలను రెచ్చగొడుతున్న జోసెఫ్ అలియాస్ ప్రశ్న రావణ్‌ను సమర్థించడం, ఉపా చట్టాన్ని నాని అపహాస్యం చేశారని.. ఆయనపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని తెదేపా నేతలు ఉమ్మడి వెంకటేశ్వరరావు, కొట్టేటి హనుమంతరావు మిగతా .. 2లో..

జేఎన్‌టీయూ స్నాతకోత్సవం

## విజయనగరంలోనే జరపాలి

గవర్నర్‌కు బొత్స లేఖ



**విజయనగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** విజయనగరం జిల్లాలోని జేఎన్‌టీయూ గురజాడ విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవం వేదికను మార్చాలన్న నిర్ణయంపై ఏపీ శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని విశాఖపట్నంలో కాకుండా విజయనగరంలోనే నిర్వహించేలా చొరవ తీసుకోవాలని కోరుతూ ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్‌కు ఆయన ఒక లేఖ రాశారు. స్నాతకోత్సవానికి మిగతా .. 2లో..


రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకు

## వైసీపీ కుట్రలు పన్నుతోంది

జనసేన ఎమ్మెల్యే విజయ్



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో మతాల మధ్య చిచ్చుపెట్టి, అలజడులు సృష్టించేందుకు వైసీపీ తెరవెనుక పెద్ద ఎత్తున కుట్రలు పన్నుతోందని జనసేన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. వైసీపీ ఆడుతున్న ఈ ప్రమాదకరమైన రాజకీయ క్రీడను ప్రజలంతా గమనించాలని కోరారు. రాష్ట్రంలో సనాతన ధర్మం, హిందుత్వంపై కావాలనే కొందరు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విజయ్ మండిపడ్డారు. ఏలూరు సభలో జడ శ్రవణ్ అనే వ్యక్తి మిగతా .. 2లో..




వైసీపీ నేతలు వికృత శైలిని ఎంచుకున్నారు..

# వాళ్ల ట్రాప్‌లో పడొద్దు


**ఏపీ కేబినెట్ సమావేశం సీఎం చంద్రబాబు**
**సోషల్ మీడియాలో అభ్యంతరకర వీడియోలు, పోస్టులపై మంత్రుల ఆగ్రహం**
**కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశం**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో ఈరోజు జరిగిన ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలి సమావేశంలో సోషల్ మీడియా వేదికగా సాగుతున్న అసత్య ప్రచారాలపై సుదీర్ఘమైన చర్చ జరిగింది. డిజిటల్ వేదికల్లో ప్రభుత్వంపై, కూటమి నేతలపై వస్తున్న అభ్యంతరకర వీడియోలు, పోస్టులపై సమావేశంలో మంత్రులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భావ ప్రకటన స్వేచ్ఛను గౌరవిస్తూనే.. హద్దులు మీరి అసత్యాలు వక్రీకరిస్తే మాత్రం కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను మంత్రిమండలి ఆదేశించింది. సోషల్ మీడియా సైబర్ నేరాల నియంత్రణకు వెంటనే ఒక ప్రత్యేక 'టాస్క్ ఫోర్స్' ఏర్పాటు చేయాలని, మిగతా .. 2లో..

చర్చలు కొనసాగించాలని

## ఇరాన్ కోరింది : ట్రంప్




**విశ్వం వాయిస్ న్యూస్ :** అమెరికా, ఇరాన్‌ల మధ్య మళ్లీ తీవ్ర స్థాయిలో దాడులు కొనసాగుతున్న వేళ అధ్యక్షుడు ట్రంప్ మరోసారి స్పందించారు. చర్చలు కొనసాగించాలని ఇరాన్ తమను కోరిందని.. అందుకు తాము అంగీకరించామన్నారు. కానీ, ఇరుదేశాలు చేసుకున్న కాల్పుల విరమణ ఒప్పందం మాత్రం ఇప్పటికే ముగిసిందని వారికి స్పష్టం చేశామన్నారు. ఈ మేరకు 'ట్రూత్ సోషల్'లో ట్రంప్ పోస్టు చేశారు. మరోవైపు తమదేశంపై అమెరికా దాడులు చేస్తుండడంపై ఇరాన్ తీవ్రంగా మిగతా .. 2లో..

పోలీసులను నమ్మితే..

## నాపైనే నిందలేశారు

'కరూర్' ఘటనపై తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్



**విశ్వం వాయిస్ న్యూస్ :** కరూర్ తొక్కిసలాట ఘటన కచ్చితంగా రాజకీయ కుట్రేనని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ అన్నారు. ఆ ర్యాలీకి ఎక్కువ మంది వచ్చారని తెలిసినా.. నాడు పోలీసులు దాన్ని ఎందుకు మధ్యలోనే రద్దు చేయలేదని ప్రశ్నించారు. తాను పోలీసులను నమ్మితే.. మరణాలకు తననే నిందించారని ఆవేదన వ్యక్తం చేశారు. సీఎం హోదాలో తొలిసారి కరూర్‌లో పర్యటించిన విజయ్.. నాటి ఘటనను గుర్తుచేసుకుంటూ ఒకింత భావోద్వేగానికి మిగతా .. 2లో..

## ఖరీఫ్‌కు సమృద్ధిగా ఎరువుల నిల్వలు

**బఫర్ స్టాక్‌తో ప్రభుత్వం అప్రమత్తం - రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల సరఫరా కొనసాగుతోంది**
**రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు : మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన యూరియా, డీఏపీతో పాటు అన్ని రకాల ఎరువులను ప్రభుత్వం సమృద్ధిగా అందుబాటులో ఉంచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం జులై 10వ తేదీ నాటికి 3.70 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా, 0.90 లక్షల మెట్రిక్ టన్నుల డీఏపీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని శుక్రవారం ఓ ప్రకటనలో వెల్లడించారు. మంత్రి మాట్లాడుతూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లాల వారీగా మార్క్‌ఫెడ్ గోదాముల్లో తగిన బఫర్ స్టాక్‌ను నిల్వ ఉంచామని, ఎక్కడైనా నిల్వలు తగ్గిన వెంటనే అదనపు ఎరువులను తరలించేలా అధికారులు నిరంతరం మిగతా .. 2లో..

ఒకే స్క్రిప్ట్‌తో... ఆ ముగ్గురూ

## పవన్‌ను టార్గెట్ చేశారు

**రాష్ట్ర మంత్రి, జనసేన నేత కందుల దుర్గేష్**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు వైసీపీ భారీ కుట్రకు తెరలేపిందని, అందులో భాగంగానే జడా శ్రావణ్ కుమార్, నటుడు ప్రకాశ్ రాజ్, యూట్యూబర్ జోసెఫ్ రావణ్ పనిచేస్తున్నారని రాష్ట్ర మంత్రి, జనసేన నేత కందుల దుర్గేశ్ సంచలన ఆరోపణలు చేశారు. పవన్ కల్యాణ్‌ను లక్ష్యంగా చేసుకుని ఈ ముగ్గురూ తాడేపల్లి నుంచి వస్తున్న ఒకే స్క్రిప్ట్‌ను అమలు చేస్తున్నారని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మేధావుల ముసుగులో వీరు చేస్తున్న ప్రయత్నాలు, వైఎస్ జగన్‌తో జడా శ్రావణ్ భేటీ కావడంతో బట్టబయలయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేశ్, జడా శ్రావణ్‌ను లక్ష్యంగా చేసుకుని పలు సూటి ప్రశ్నలు మిగతా .. 2లో..

## అమరావతికి 'శాంసంగ్ సిటీ'

**దక్షిణ కొరియాలో పర్యటిస్తున్న మంత్రి నారా లోకేష్**



**విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్‌ను అత్యాధునిక సాంకేతికత, పారిశ్రామిక పెట్టుబడులకు గమ్యస్థానంగా మార్చే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యా, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ తన దక్షిణ కొరియా పర్యటనలో కీలక సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ (బీఈఎస్ఎస్) తయారీలో పేరొందిన డెల్టా ఎక్స్, ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్ కంపెనీల ఉన్నతాధికారులతో ఆయన వేర్వేరుగా భేటీ అయ్యారు. ఏపీలో భారీ ఎత్తున తయారీ, పరిశోధన యూనిట్లను స్థాపించాలని ఆయన ఈ కంపెనీలను ఆహ్వానించారు.

**ఏపీలో బ్యాటరీ యూనిట్‌కు డెల్టా ఎక్స్ సానుకూలం**

సియోల్‌లో డెల్టా ఎక్స్ ఫౌండర్, సీఈవో స్టీఫెన్ కిమ్‌తో మంత్రి లోకేశ్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మిగతా .. 2లో..

రాజధాని రైతుల రుణమాఫీకి

## ఏపీ క్యాబినెట్ ఆమోదం



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి సుస్థిర అభివృద్ధి సాధించడంపై మంత్రివర్గ సమావేశంలో విస్తృత చర్చ జరిగినట్లు మంత్రి పార్థసారథి తెలిపారు. అజెండాలోని 30కి పైగా అంశాలకు క్యాబినెట్ ఆమోదం తెలిపినట్లు వివరించారు. మంత్రివర్గ సమావేశం ముగిసిన అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో పార్థసారథి మాట్లాడారు. గ్రామాల్లో రూ.9,355 కోట్లతో 10 మల్టీ విలేజ్ డ్రింకింగ్ వాటర్ స్కీమ్స్‌కు మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు పార్థసారథి తెలిపారు. విశాఖలో ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ఏర్పాటుకు క్యాబినెట్ అనుమతి ఇచ్చినట్లు చెప్పారు. రూ.50 కోట్లతో పర్యాటక ప్రచారానికి మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. నెల్లూరులోని ఐటీసీ హోటల్, కడపలో మాధవి హోటల్, విజయవాడలో సరోవర్ పోర్టికో హోటల్‌కు ప్రోత్సాహకాలు ఇచ్చేందుకు క్యాబినెట్ అంగీకారం తెలిపినట్లు చెప్పారు. రాజధాని అమరావతిలో రెండో విడతకు భూములు ఇచ్చే 7 గ్రామాల రైతులకు మిగతా .. 2లో..

తిరుపతిలో

## 'మల్లారెడ్డి డీమ్డ్ వర్సిటీ'

ఎమ్మెల్యే మల్లారెడ్డి



**తిరుమల, విశ్వం వాయిస్ న్యూస్ :** తిరుమల శ్రీవారిని తెలంగాణ ఎమ్మెల్యే మల్లారెడ్డి దర్శించుకున్నారు. శ్రీవాణి ట్రస్ట్ దాతల దర్శన సమయంలో స్వామివారి సేవలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మల్లారెడ్డి మాట్లాడారు. "మూడున్నర దశాబ్దాల్లో మిగతా .. 2లో..

## ఏపీలో మళ్లీ కలకలం రేపుతున్న కరోనా

**కడప, రాజంపేటల్లో కోవిడ్ లక్షణాలతో ఇద్దరి మృతి!**



**విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రపంచాన్ని ఒకప్పుడు వణికించిన కరోనా వైరస్ ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ కలకలం రేపుతోంది. తాజాగా కడప జిల్లాలో కోవిడ్ తరహా లక్షణాలతో ఇద్దరు వ్యక్తులు మృతి చెందడం స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. వివరాల్లోకి వెళితే... జిల్లాలో ఇటీవల కొందరికి అనుమానంతో చేసిన మిగతా .. 2లో..

## వాళ్లు నన్ను చంపేస్తారేమో.. అయినా లొంగిపోతా : షేక్ హసీనా



**విశ్వం వాయిస్ న్యూస్ :** బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా కీలక వ్యాఖ్యలు చేశారు. తాను స్వదేశానికి వెళ్లి కోర్టు ముందు లొంగిపోయేందుకు సిద్ధంగా ఉన్నానని వెల్లడించారు. అక్కడ తన ప్రాణాలకు ముప్పు ఉన్నప్పటికీ.. స్వదేశానికి వెళ్లే యోచనలో ఉన్నానని చెప్పారు. ఓ అంతర్జాతీయ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తాను అరెస్టు కావడానికి లేదా చావడానికైనా మిగతా .. 2లో..

భద్రాద్రి రాముడిపై ఆన..

## వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు మావే

**తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి**



**మధిర, విశ్వం వాయిస్ న్యూస్ :** తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు 2028 డిసెంబర్‌లో జరగవన్నారు. అసెంబ్లీ స్థానాల సంఖ్య 119 నుంచి 182కి.. లోక్‌సభ స్థానాలు 17 నుంచి 26కి పెరుగుతాయని.. 2029 మే-జూన్‌లో శాసనసభ మిగతా .. 2లో..

కువైట్‌లో జులై 19 వరకు

## పాస్‌పోర్ట్, వీసా సేవలు నిలిపివేత



**విశ్వం వాయిస్ న్యూస్ :** కువైట్‌లో భారత ఎంబసీ కీలక అప్‌డేట్ ఇచ్చింది. జులై 19 వరకు భారతీయుల సాధారణ పాస్‌పోర్ట్, వీసా సేవలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. పాలనాపరమైన కారణాల వల్ల ఈ నిర్ణయం తీసుకున్నామని, కేవలం అత్యవసర కేసుల్లో మాత్రమే సేవలు అందుబాటులో ఉంటాయని మిగతా .. 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## వాళ్ల ట్రాప్‌లో పడొద్దు

అవసరమైతే నిపుణులను బయటి నుంచి తీసుకోవాలని సూచించింది. అంతేకాకుండా, ఈ కేసులలో ఎలాంటి న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు కొత్తగా పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించుకోవాలని స్పష్టం చేసింది. ఈ కార్యాచరణపై ఇప్పటికే ఉన్న కేబినెట్ సబ్ కమిటీలోనూ చర్చించనున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే వైసీపీ నేతలు ఈ సరికొత్త వికృత ప్రచార శైలిని ఎంచుకున్నారని ఈ సందర్భంగా చంద్రబాబు మంత్రులకు వివరించారు. "వారు కావాలనే ఎమ్మెల్యేలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వారి ట్రాప్‌లో పడొద్దు. సంయమనం పాటించండి" అని సూచించారు. అనంతపురం సహా పలు జిల్లాల్లో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలను ఈ సందర్భంగా సీఎం ప్రస్తావించారు. ప్రతికూల ప్రచారాలను తిప్పికొడుతూ... ప్రభుత్వం చేస్తున్న మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనదేనన్నారు. జిల్లాల పర్యటనలకు వెళ్లే ఇన్‌ఛార్జ్ మంత్రులు స్థానిక ఎమ్మెల్యేలతో పూర్తిస్థాయిలో సమన్వయం చేసుకోవాలని, రెవెన్యూతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న ఇతర క్షేత్రస్థాయి సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని ఆదేశించారు.

## ఇరాన్ కోరింది : ట్రంప్

స్పందించింది. తమ మౌలిక సదుపాయాలపై జరిగే ఏ దాడికైనా ప్రతీకారం తీర్చుకుంటామని స్పష్టం చేసింది. ఈ దురాగతాలకు కారణమైన వారు మా ప్రతిస్పందన నుంచి తప్పించుకోలేరని పేర్కొంది.

## నాపైనే నిందలేశారు

గురయ్యారు. "ఒక మనిషి ఉన్నత శిఖరాలను అధిరోహించినా సరే.. తన జీవితంలో ఎక్కడో ఓ చోట బాధాకరమైన క్షణాలను ఎదుర్కోక తప్పదు. నా రాజకీయ ప్రయాణంలో కరూర్ ఘటన అలాంటిదే. ఆ తొక్కిసలాటలో ఎంతోమంది తల్లులు తమ బిడ్డలను కోల్పోయారు. దీనికి బాధ్యులెవరు? ఆ రోజు ర్యాలీకి రద్దీ ఎక్కువగా ఉందని పోలీసులకు అనిపించినప్పుడు మమ్మల్ని అలర్ట్ చేయాల్సింది. లేదా సమావేశాన్ని రద్దు చేయాల్సింది. వారికి అన్ని హక్కులూ ఉన్నాయి కదా..! కానీ, అవేవీ చేయకుండా వారు చోద్యం చూశారు. బహుశా అలా చేయమని వారిపై ఎవరి (నాటి డీఎంకే ప్రభుత్వాన్ని ఉద్దేశిస్తూ) ఒత్తిడైనా ఉండి ఉంటుంది. రద్దీని నియంత్రించగలరని నేను పోలీసులను నమ్మాను. కానీ, నా వల్లే మరణాలు జరిగాయని నాడు నాపై నిందలేశారు. ఘటన తర్వాత నేను పారిపోయానని ప్రత్యర్థులు నాపై బురదజల్లారు. కానీ, నేను పారిపోలేదు. ప్రజలకు సేవ చేసేందుకే రాజకీయాల్లోకి వచ్చా" అని విజయ్ అన్నారు. కరూర్ విషాదాన్ని తానెప్పటికీ మర్చిపోలేనని, మృతుల జ్ఞాపకార్థం పార్టీ తరఫున స్మారకాన్ని నిర్మిస్తానని సీఎం వెల్లడించారు. ఈ సందర్భంగా తన ప్రభుత్వాన్ని కూల్చేందుకు ఇటీవల జరిగిన ప్రయత్నాలపై విజయ్ స్పందించారు. ప్రజలు తనవైపే ఉన్నారని తెలిపారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా.. తమను అధికారంలో నుంచి దించలేరంటూ డీఎంకే-అన్నాడీఎంకేపై పరోక్ష విమర్శలు గుప్పించారు. గత ప్రభుత్వాలు భారీ ఎత్తున అవినీతికి పాల్పడ్డాయని విజయ్ విమర్శించారు. తమ హయాంలో ప్రభుత్వ ఆఫీసుల్లో అవినీతి పేరే వినిపించదని తెలిపారు. ఒక్క పైసా కూడా లంచం తీసుకోకుండా.. నిజాయతీగా ప్రజలకు సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమయంలో గతేడాది సెప్టెంబరులో కరూర్ ఘటన జరిగిన సంగతి తెలిసిందే. విజయ్ ఎన్నికల ప్రచారం నిమిత్తం టీవీకే పార్టీ ఏర్పాటు చేసిన ర్యాలీలో తొక్కిసలాట జరిగి 41 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన విజయ్.. అధికారంలోకి వచ్చిన తర్వాత బాధిత కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తానని ప్రకటించారు. అన్నట్లుగానే.. నేడు అర్హులైన వారికి నియామక పత్రాలు అందజేశారు.

## మాజీ మంత్రి కొడాలి నానిపై ఫిర్యాదు

విజయవాడ వన్‌టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైకాపా నాయకులకు రాజ్యాంగంపై గౌరవం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. మహిళా ఎస్సై భాగ్యశ్రీని తెదేపా నాయకులు కలిసి ఫిర్యాదు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు మైలవరపు దుర్గారావు, గుర్రం కొండ, దేవరాజు తదితరులు పాల్గొన్నారు.

## విజయనగరంలోనే జరపాలి

తనను ఆహ్వానించినందుకు గవర్నర్ కు బొత్స ధన్యవాదాలు తెలిపారు. "విజయనగరం లాంటి వెనుకబడిన జిల్లాలో విద్యా రంగాన్ని పరుగులు పెట్టించేందుకు ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేశాం. అలాంటి ప్రతిష్ఠాత్మక సంస్థకు సంబంధించిన మొట్టమొదటి స్నాతకోత్సవాన్ని అదే జిల్లాలో జరపడమే అత్యంత సముచితం. ఈ అట్టహాస వేడుకను విజయనగరంలో కాకుండా, విశాఖపట్నంలోని ఆంధ్రా యూనివర్సిటీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించాలని అనుకోవడం సరికాదు. ఈ నిర్ణయం వల్ల విజయనగరం జిల్లా ప్రజల ఆత్మగౌరవం దెబ్బతింటుంది. అక్కడ ఈ వేదిక మార్పుపై తీవ్ర నిరసనలు, తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నాయి. స్థానిక ప్రజల, విద్యార్థుల ఆకాంక్షలు, ఆనందాన్ని గౌరవించాల్సిన బాధ్యత మనపై ఉంది. కాబట్టి, విజయనగరం జిల్లా వాసుల సెంటిమెంట్‌ను పరిగణనలోకి తీసుకుని, యూనివర్సిటీ తొలి స్నాతకోత్సవాన్ని విజయనగరంలోనే నిర్వహించేలా ఈ నిర్ణయాన్ని పునఃపరిశీలించండి" అని తన లేఖ ద్వారా బొత్స కోరారు.

## వైసీపీ కుట్రలు పన్నుతోంది

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తూ మాట్లాడటం వెనుక తాడేపల్లి పెద్దల హస్తం ఉందన్న అనుమానాలు వ్యక్తం చేశారు. మత ఘర్షణలకు ప్లాన్ చేస్తున్న ఈ ముఠాకు, తాడేపల్లికి ఉన్న ఆర్థిక, రాజకీయ సంబంధాల గుట్టును పోలీసులు పూర్తిగా బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. జగన్‌కు వ్యతిరేకంగా తానే రూ. 25 కోట్లు ఖర్చు పెట్టానని చెప్పుకుంటున్న జడ శ్రవణ్‌కు అసలు అన్ని కోట్ల డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో సమాధానం చెప్పాలని నిలదీశారు. ప్రశాంతంగా ఉన్న సమాజంలో విషం చిమ్మేందుకు కుట్రలు జరుగుతున్నాయన్నారు. యూట్యూబర్ రావణ్, నటుడు ప్రకాశ్ రాజ్, అలాగే జడ శ్రవణ్‌లకు అసలు సనాతన ధర్మం అంటే ఏంటో తెలుసా? అని ప్రశ్నించారు. వీరంతా కేవలం ఒక అజెండా ప్రకారం పనిచేస్తున్న 'పెయిడ్ ఆర్టిస్ట్‌లు' అని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వంలో అన్ని కులాలకు, మతాలకు సమాన గౌరవం లభిస్తుందని స్పష్టం చేసిన ఆయన... హిందుత్వంపై, సనాతన ధర్మంపై ఇలాంటి కుటిల యత్నాలు కొనసాగిస్తే మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు.

## ఖరీఫ్‌కు సమృద్ధిగా ఎరువుల నిల్వలు

పర్యవేక్షిస్తున్నారని చెప్పారు. చాలా కంపెనీల నుంచి ఎరువుల స్టాక్‌ను వ్యవసాయ శాఖ స్వాధీనం చేసుకుని ప్రభుత్వ గోదాముల్లో భద్రపరుస్తోందని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తుతం 3,69,646 మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉండగా, ఇది ఖరీఫ్ అవసరాల్లో 85 శాతం మేరకు సరిపోతుందని మంత్రి తెలిపారు. అలాగే 85,683 మెట్రిక్ టన్నుల డీఏపీ నిల్వలు ఉండగా, ఇది ప్రస్తుత సీజన్ అవసరాల్లో 64 శాతం మేర అందుబాటులో ఉందన్నారు. అవసరానికి అనుగుణంగా నిరంతరం అదనపు ర్యాకులు రాష్ట్రానికి చేరుతున్నాయని, రైతులకు ఎక్కడా ఇబ్బందులు రాకుండా సరఫరా కొనసాగుతోందని స్పష్టం చేశారు. యూరియా నిల్వల పరంగా అన్ని జిల్లాల్లో అవసరమైన బఫర్ స్టాక్‌ను ఉంచామని, డీఏపీ పంపిణీ కూడా ప్రణాళిక ప్రకారం కొనసాగుతోందని తెలిపారు. జిల్లాల వారీగా నిల్వలు, వినియోగాన్ని ప్రతిరోజూ సమీక్షిస్తూ అవసరమైన చోట వెంటనే అదనపు నిల్వలు తరలిస్తున్నామని చెప్పారు. విజయనగరం జిల్లాలోని ఆర్. అముదాలవలస మండలం సంకిలి రైతు సేవా కేంద్రం వద్ద జరిగిన ఘటనపై మంత్రి అచ్చెన్నాయుడు స్పందించారు. సంకిలి ఆర్ఎస్‌కే పరిధిలో 731 ఎకరాల వరి, 90 ఎకరాల ఉద్యాన పంటలు, 80 ఎకరాల చెరకు సాగు పరిధి ఉండగా, ప్రస్తుతం 90 ఎకరాల వరి, 80 ఎకరాల చెరకు మాత్రమే సాగు జరిగిందన్నారు. ఈ ఆర్ఎస్‌కే పరిధిలోని సంకిలి, చిన్నయ్యపేట, బొడ్డవలస, అప్పాపురం, ఎం.ఆర్.పేట గ్రామాలకు తొలి దఫా అవసరంగా 811 బస్తాల యూరియా అవసరమని తెలిపారు. ఇప్పటికే బొడ్డవలస, అప్పాపురం గ్రామాలకు 225 బస్తాలు పంపిణీ పూర్తయిందని, మిగిలిన గ్రామాలకు 219 బస్తాల పంపిణీని యూరియా కార్డులు, ఈ-పాస్‌×మీ ద్వారా చేపట్టే సమయంలో రైతులు పెద్ద సంఖ్యలో రావడంతో అదనపు డిమాండ్ ఏర్పడిందన్నారు. అదనంగా వెంటనే 444 బస్తాల యూరియాను సమీప రైతు సేవా కేంద్రం నుంచి తెప్పించి అదే రోజు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించి, టోకెన్ విధానం, క్యూలైన్ ఏర్పాటు చేసి పంపిణీని కొనసాగిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం జిల్లాలో 9,987 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వలు, అందులో మార్క్‌ఫెడ్ వద్ద 4,850 మెట్రిక్ టన్నుల బఫర్ స్టాక్ అందుబాటులో ఉందని మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలో ఎక్కడా ఎరువుల కొరత లేదని, కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి అచ్చెన్నాయుడు విమర్శించారు. రైతులు అలాంటి అసత్య ప్రచారాలను నమ్మవద్దని, అవసరమైన ఎరువులను ప్రభుత్వం సమయానికి అందిస్తుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ యంత్రాంగం రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిరంతరం అప్రమత్తంగా పనిచేస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

## పవన్‌ను టార్గెట్ చేశారు

సంధించారు. "జగన్‌పై పోరాటానికి రూ. 25 కోట్లు సొంత డబ్బులు ఖర్చు పెట్టానని చెప్పిన శ్రావణ్‌కు అంత సొమ్ము ఎలా వచ్చిందో చెప్పాలి. ఒక సాధారణ కుటుంబం నుంచి వచ్చిన ఆయన, తక్కువ కాలం జడ్జిగా పనిచేసి, తర్వాత సాధారణ న్యాయవాదిగా ఉన్నారు. అలాంటి వ్యక్తికి అంత డబ్బు ఎలా వస్తుంది? మాకు తెలిసిన సమాచారం ప్రకారం, అవినీతి కేసుల్లో ఉండటం వల్లే ఆయన జడ్జి ఉద్యోగానికి రాజీనామా చేయాల్సి వచ్చింది. అలాగే, సుగాలి ప్రీతి తల్లిని మోసం చేసిన మాట వాస్తవం కాదా?" అని దుర్గేశ్ నిలదీశారు. పవన్ కల్యాణ్ ఏనాడూ శ్రావణ్ ప్రస్తావన తేకపోయినా, కేవలం వైసీపీ ఆదేశాలతోనే శ్రావణ్ పదేపదే పవన్‌ను లక్ష్యంగా చేసుకుంటున్నారని విమర్శించారు. జోసెఫ్ రావణ్, శ్రావణ్, ప్రకాశ్ రాజ్‌ల మధ్య ఉన్న 'క్యాష్ బంధం' ఏంటో బయటపెట్టాలని దుర్గేశ్ డిమాండ్ చేశారు. "రావణ్‌ను అరెస్ట్ చేస్తే శ్రావణ్ ఎందుకు అంతగా ఇబ్బంది పడుతున్నారు? ప్రశ్నించే హక్కు అంటే బూతులు తిట్టడమేనా? వ్యక్తిత్వ హననం చేసేవారిని వెనకేసుకు రావడమేనా మీ పని?" అని ప్రశ్నించారు. ఈ ముగ్గురూ కలిసి ఏపీలో క్రైస్తవులను రెచ్చగొట్టి మతాల మధ్య ఘర్షణలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని, దీని వెనుక వైసీపీ ఎజెండా స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. ప్రకాశ్ రాజ్ గురించి మాట్లాడుతూ, "కర్ణాటకలోని ధర్మస్థల పుణ్యక్షేత్రంపై, అక్కడి ఆచారాలపై ఆయన చేసిన విమర్శలు అందరికీ తెలుసు. ఆ కుట్ర కేసులో అరెస్ట్ అయిన చిన్నయ్య అనే వ్యక్తి, ప్రకాశ్ రాజ్ చీకటి కోణాన్ని బయటపెట్టాడు. ఆ కేసు నుంచి తప్పించుకోవడానికే ప్రకాశ్ రాజ్ ఏపీలో ఘర్షణలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నాడు" అని దుర్గేశ్ ఆరోపించారు. పవన్ కల్యాణ్ ఆదాయంపై శ్రావణ్ చేస్తున్న విమర్శలను దుర్గేశ్ తిప్పికొట్టారు. "ఒక పెద్ద హీరో సినిమా పూర్తికావడానికి రెండు, మూడు సంవత్సరాలు పడుతుంది. 2024 ఎన్నికల అఫిడవిట్‌లో పవన్ తన ఆదాయ వివరాలను స్పష్టంగా పేర్కొన్నారు. అయినా కొత్త వాదనలు తేవడం విడ్డూరం. పవన్‌ను ఒక కులానికో, మతానికో పరిమితం చేయాలని, సనాతన ధర్మంపై దుర్మార్గపు మాటలు మాట్లాడాలని వీరందరికీ తాడేపల్లి నుంచే స్క్రిప్ట్ వస్తోంది" అని దుర్గేశ్ విమర్శించారు. రోజురోజుకీ బలోపేతం అవుతున్న కూటమి ప్రభుత్వాన్ని బలహీనపరిచి, అస్థిరపరచడమే వీరి ఏకైక ధ్యేయమని ఆరోపించారు. ఈ కుట్రను తాము తప్పనిసరిగా ఎదుర్కొంటామని, ప్రజా క్షేత్రంలో వారి ముసుగు తొలగిస్తామని ఆయన స్పష్టం చేశారు.

## అమరావతికి 'శాంసంగ్ సిటీ'

మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ 160 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ, 25 గిగావాట్ల బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ ప్రాజెక్టుల లక్ష్యంతో ముందుకు సాగుతోందని వివరించారు. ఈ ప్రణాళికలకు అనుగుణంగా రాష్ట్రంలో సోలార్ మాడ్యూళ్లు, బ్యాటరీ సెల్స్ తయారీకి అనువైన పర్యావరణాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. పోర్టులు, మౌలిక సదుపాయాలు పుష్కలంగా ఉన్న ఏపీలో ఒక బీఈఎస్ఎస్ తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేయాలని ఆయన డెల్టా ఎక్స్‌ను కోరారు. దీనికి డెల్టా ఎక్స్ సీఈవో స్టీఫెన్ కిమ్ సానుకూలంగా స్పందించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆంధ్రప్రదేశ్‌లో తయారీ యూనిట్ ఏర్పాటుపై త్వరలోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఆయన మంత్రికి తెలిపారు.

**శాంసంగ్‌కు భారీ ప్రతిపాదనలు**

అనంతరం, ప్రపంచ ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ యంగ్ జో యున్‌తో మంత్రి లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు గల అవకాశాలను వివరిస్తూ పలు ప్రతిపాదనలు చేశారు.

**ఏఐ, డేటా సెంటర్ హబ్:** రాష్ట్రంలోని 10 గిగావాట్ల డేటా సెంటర్ పైప్‌లైన్‌ను ఉపయోగించుకుని, ఏఐ-కంప్యూట్, సర్వర్ తయారీ, సర్వీసింగ్‌లో ఆంధ్రప్రదేశ్‌ను శాంసంగ్‌కు ప్రధాన కేంద్రంగా మార్చాలని లోకేశ్ కోరారు.

**తయారీ యూనిట్లు:** ఏపీలో ఒక డిస్‌ప్లే ఫ్యాబ్, విశాఖపట్నంలోని ఐఎస్ఎం ఓఎస్ఏటీ క్లస్టర్‌ను ఆధారంగా చేసుకుని కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, మొబైల్స్ కోసం ఒక సెమీకండక్టర్ యూనిట్ (ఓఎస్ఏటీ) ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, రాష్ట్ర పునరుత్పాదక ఇంధన లక్ష్యాలకు మద్దతుగా మొబైల్, డివైస్ బ్యాటరీ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

**అమరావతిలో భాగస్వామ్యం:** రాజధాని అమరావతి నిర్మాణం, పారిశ్రామిక మౌలిక సదుపాయాల కల్పనలో శాంసంగ్ భాగస్వామి కావాలని ఆహ్వానించారు. అమరావతి క్వాంటం వ్యాలీలో శాంసంగ్ ఆర్& డీ విభాగాన్ని నెలకొల్పాలని సూచించారు.

**శాంసంగ్ సిటీ:** వీటన్నిటికీ మించి శాంసంగ్ బహుళ విభాగాలకు ఒకేచోట నిలయంగా ఉండేలా ఏపీలో ఒక ప్రత్యేక 'శాంసంగ్ సిటీ'ని నిర్మించాలన్న భారీ ప్రతిపాదనను కూడా లోకేశ్ వారి ముందుంచారు. మంత్రి లోకేశ్ చేసిన ఈ ప్రతిపాదనలపై శాంసంగ్ ప్రతినిధులు స్పందిస్తూ, తమ సంస్థ ఉన్నతస్థాయి బృందంతో చర్చించి నిర్ణయం వెల్లడిస్తామని తెలిపారు. మొత్తం మీద, గ్రీన్ ఎనర్జీ, హై-టెక్ తయారీ రంగాలలో కొరియా దిగ్గజాలను ఏపీకి ఆకర్షించేందుకు మంత్రి లోకేశ్ చేసిన ఈ ప్రయత్నాలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ముఖ్యంగా డెల్టా ఎక్స్ నుంచి సానుకూల స్పందన రావడం రాష్ట్రానికి శుభపరిణామంగా భావిస్తున్నారు.

## ఏపీ క్యాబినెట్ ఆమోదం

రూ.లక్షన్నర వరకు రుణమాఫీకి మంత్రివర్గం ఆమోదం తెలిపినట్లు పార్థసారథి వివరించారు. 2026 జనవరి 6 కంటే ముందు తీసుకున్న రుణాలకు దీన్ని వర్తింపజేయనున్నట్లు తెలిపారు.

**మరికొన్ని నిర్ణయాలు..**

కడపలో ఇంటిగ్రేటెడ్ అమ్యూజ్‌మెంట్ పార్కుకు ఆమోదం
విశాఖ, గుంటూరు, నెల్లూరులో అంబేద్కర్ గురుకుల సీవోఈ ఏర్పాటుకు అంగీకారం
ఐఐటీ జేఈఈ, నీట్‌కు రెసిడెన్షియల్ కోచింగ్ ప్రతిపాదనలకు ఆమోదం
పెద్దగెడ్డ రిజర్వాయర్ కమాండ్ ఏరియా ఆధునికీకరణకు అనుమతి
కుప్పంలో ఫీడర్ ఛానెల్స్, బీరగానిపల్లె రిజర్వాయర్‌కు ఆమోదం
సీఆర్‌డీఏ ఆమోదించిన సంస్థలకు భూకేటాయింపులకు గ్రీన్‌సిగ్నల్

**తప్పుడు ప్రచారాన్ని ప్రభుత్వం సహించదు**

సోషల్ మీడియా దుర్వినియోగంపై డీజీపీ, పోలీసు అధికారులు సమగ్ర నివేదిక సమర్పించారని మంత్రి పార్థసారథి తెలిపారు. విదేశాల్లో అమలులో ఉన్న సోషల్ మీడియా చట్టాలు, భారత ఐటీ చట్టంలోని లోపాలపై సమగ్రంగా చర్చించామన్నారు. మహిళలను, బాలికలను కించపరిచే పోస్టులు, వ్యక్తిత్వ హననం, ప్రభుత్వంపై తప్పుడు ప్రచారాన్ని ప్రభుత్వం సహించదని సీఎం స్పష్టం చేశారని మంత్రి తెలిపారు.

## తిరుపతిలో 'మల్లారెడ్డి డీమ్డ్ వర్సిటీ'

అనేక విద్యాసంస్థలు స్థాపించా. తిరుపతిలో యూనివర్సిటీ పెట్టాలని గతేడాది అనుకున్నా. ఇక్కడ మల్లారెడ్డి డీమ్డ్ వర్సిటీకి కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చింది" అని ఆయన తెలిపారు.

## ఏపీలో మళ్లీ కలకలం రేపుతున్న కరోనా

ఆర్టీపీసీఆర్ పరీక్షల్లో ఐదుగురికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఇదిలా ఉండగా, కడప నగరంతో పాటు రాజంపేట ప్రాంతానికి చెందిన ఇద్దరు వ్యక్తులు తీవ్రమైన కరోనా లక్షణాలతో బాధపడుతూ, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఒకేసారి ఇద్దరు ప్రాణాలు కోల్పోవడంతో అప్రమత్తమైన ఆరోగ్య శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగారు. కడప, రాజంపేటల్లోని బాధిత ప్రాంతాలలో స్పెషల్ మెడికల్ టీమ్స్ పర్యటిస్తున్నాయి. మృతుల కుటుంబ సభ్యులతో పాటు, వారితో ప్రాథమికంగా పరిచయం ఉన్నవారి (ప్రైమరీ కాంటాక్స్) వివరాలను సేకరిస్తున్నారు. స్థానికంగా ఎవరికైనా జ్వరం, దగ్గు, శ్వాసకోస సమస్యలు ఉన్నాయా అనే అంశంపై ఇంటింటి సర్వే నిర్వహిస్తున్నారు. మరణానికి గల కచ్చితమైన కారణాలు, వైరస్ యొక్క కొత్త వేరియంట్ ఏమైనా ఉందా అనే కోణాన్ని నిర్ధారించుకోవడానికి బాధితుల నమూనాలను సేకరించి, పూణేలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ వైరాలజీ ల్యాబ్‌కు పంపించారు. అయితే, జిల్లాలో కరోనా వైరస్ వ్యాప్తి, ఈ మరణాలపై వైద్య ఆరోగ్య శాఖ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయకపోవడం గమనార్హం. అధికారులు అధికారికంగా నిర్ధారించే వరకు ప్రజలు భయాందోళనలకు గురికాకుండా, అవసరమైన జాగ్రత్తలు పాటించాలని నిపుణులు సూచిస్తున్నారు.

## వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు మావే

ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. 182 స్థానాల్లో 117 సీట్లకు పైగా గెలుస్తామని, ఇది భద్రాచలం రాముడిపై ఆన అని రేవంత్ వ్యాఖ్యానించారు. రైతుభరోసా తుది విడత సాయం పంపిణీ సందర్భంగా ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం జగన్నాథపురంలో నిర్వహించిన బహిరంగ సభలో సీఎం మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ సీఎం కేసీఆర్, బీఆర్ఎస్, భాజపాపై విమర్శలు చేశారు. అంతకుముందు హెలిప్యాడ్ వద్ద డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు సీఎంకు స్వాగతం పలికారు. "ఇక్కడి ప్రజలను చూస్తే నా గుండె పులకిస్తోంది. రాజకీయంగా నాకు పాలమూరు ప్రాణం. నా రాజకీయ ఎదుగుదలలో ఖమ్మం గుండెకాయగా పనిచేసింది. నేడు వరి కొనుగోలు చేసి బోనస్ ఇస్తున్నాం. రైతును రాజు చేయాలని మంత్రి తుమ్మల ప్రయత్నిస్తున్నారు. నాడు వరి వేస్తే ఉరే అని కేసీఆర్ అన్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదని అసత్యాలు చెప్పారు. ఉచిత కరెంట్.. కాంగ్రెస్ పేటెంట్ రైట్. మా ప్రభుత్వం వచ్చిన రెండున్నరేళ్లలో రైతులకు రూ.1.70లక్షల కోట్లు ఖర్చు చేశాం" అని రేవంత్ అన్నారు.

**కల్వకుంట్ల కుటుంబాన్ని పాతాళానికి తొక్కేవరకు విశ్రమించం**

కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ రాజకీయ ముఖచిత్రం నుంచి పాతాళానికి తొక్కే వరకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విశ్రమించరని రేవంత్‌రెడ్డి అన్నారు. "గత ఎన్నికల సమయంలో కేసీఆర్ మాయమాటలు, మూటలతో వస్తున్నారని కొందరు చెప్పారు. వాళ్లని ఎలా ఎదుర్కోగలరని ప్రశ్నించారు. వాళ్లు ఎలా వచ్చినా కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తోందని ఆనాడే అన్నా. ఎన్నికల్లో మాకు 64 సీట్లు వచ్చాయి. ఉప ఎన్నికల్లో మరో 2 గెలిచాం. బీఆర్ఎస్‌కు లోక్‌సభ ఎన్నికల్లోనూ గుండు సున్నా తప్పదని చేవెళ్ల సభలో చెప్పా. అన్ని ఎన్నికల్లోనూ నేను చెప్పినట్లుగానే ప్రజలు తీర్పు ఇచ్చారు. ఎన్నికల్లో ఓడించి పాపాల భైరవుడిని ఫాంహౌస్‌కి పరిమితం చేశాం. కౌరవ వంశాన్ని తెలంగాణ గడ్డ నుంచి తొలగిస్తాం. కాసుకో కేసీఆర్.. నిన్ను, నీ బంధువులను, సర్వేలను ఓడిస్తాం. మిమ్మల్ని ఓడించేందుకు రోజూ 18 గంటలు పనిచేస్తాం.

**భాజపాతో హరీశ్‌రావు మంతనాలు**

కల్వకుంట్ల కుటుంబంలోనే కుట్రలు, కుతంత్రాలు. ఆ కుటుంబంలో ఒకరిని చూస్తే.. మరొకరికి నచ్చదు. మేడిగడ్డలో నీళ్లు నింపాలని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు. అక్కడ నీళ్లు నింపితే భద్రాచలం మునుగుతుంది. మీ రాజకీయాల కోసం భద్రాచలం రాముడు మునగాలా?హరీశ్‌రావు భాజపా నేతలతో రాత్రి మంతనాలు చేస్తున్నారు. అలా చేయడంలేదని భద్రాచలం రాముడిపై ఆయన ప్రమాణం చేస్తారా?" అని రేవంత్ సవాల్ విసిరారు. మోదీ, అమిత్‌షా ఇతర పార్టీలను లొంగదీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. "ఇప్పటికే తృణమూల్ కాంగ్రెస్, ఆప్‌లను వారు చీల్చారు. ఇతర పార్టీలను కూడా లొంగదీసుకుని లోక్‌సభ సీట్ల పెంపు బిల్లును ఎలా అయినా ఆమోదింపజేసుకోవడానికి సర్వశక్తులు ఒడ్డుతున్నారు. ఈ విషయంలో వారు విజయం సాధించడానికి అవకాశం ఉంది" అని రేవంత్ అన్నారు.

## వాళ్లు నన్ను చంపేస్తారేమో.. అయినా లొంగిపోతా : షేక్ హసీనా

సిద్ధంగా ఉన్నానని తెలిపారు. అయితే, ఈ విషయంపై బంగ్లా ప్రస్తుత ప్రభుత్వంతో ఎలాంటి సంప్రదింపులు జరపలేదని హసీనా స్పష్టం చేశారు. "స్వదేశానికి వెళ్లిన తర్వాత వాళు నన్ను అరెస్టు చేయొచ్చు. చంపేసే అవకాశమూ ఉంది. అయినా నేను వెళ్లాలి. నా పార్టీ నేతలు, కార్యకర్తలు తీవ్రమైన అణచివేతకు గురవుతున్నారు. మరణం సంభవిస్తే.. నా తల్లిదండ్రులను ఖననం చేసిన చోట, నా సొంత గడ్డపైనే చనిపోవాలని కోరుకుంటున్నా" అని హసీనా పేర్కొన్నారు. ఏదేమైనా ఈ డిసెంబర్‌లో తనతో పాటు అవామీ లీగ్ పార్టీ సీనియర్ నేతలు స్వదేశానికి వెళ్లి కోర్టుల్లో లొంగిపోవాలని అనుకుంటున్నామని చెప్పారు. తన అప్పగింతపై భారత ప్రభుత్వానికి బంగ్లా అధికారులు అనేక లేఖలు రాస్తున్నారని.. ఈ నేపథ్యంలోనే ఈ నిర్ణయం తీసుకున్నానని పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు హింసాత్మకంగా మారిన నేపథ్యంలో ఆగస్టు 5, 2024న దేశం విడిచి భారత్‌కు వచ్చిన షేక్ హసీనా ఇక్కడే ఆశ్రయం పొందుతున్న విషయం తెలిసిందే. అయితే, నిరసనలను అణచివేయడంలో మాజీ ప్రధాని పాత్ర ఉందంటూ ఆమెపై అక్కడ అనేక కేసులు నమోదయ్యాయి. హసీనా వాటిని తోసిపుచ్చారు. విచారణ జరిపిన బంగ్లాదేశ్ ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రైబ్యునల్.. 2025లో ఆమెకు మరణశిక్ష విధించింది. అయితే, స్వదేశం వెళ్లేందుకు సిద్ధమేనని ఇటీవల మీడియాతో ఆమె చెప్పినప్పటికీ.. కచ్చితమైన సమయం (డిసెంబర్‌లో)పై మాత్రం ఇప్పుడే స్పష్టత ఇచ్చారు. ఇదిలాఉంటే, హసీనాను అప్పగించాలని బంగ్లా ప్రభుత్వం భారత్‌ను అనేకసార్లు కోరగా.. ఆ విషయంలో న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే.

## పాస్‌పోర్ట్, వీసా సేవలు నిలిపివేత

తెలిపింది. ఇందుకోసం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల మధ్య కాన్సులర్ విభాగాన్ని సంప్రదించాలని పేర్కొంటూ కువైట్‌లోని భారత ఎంబసీ ఓ ప్రకటన విడుదల చేసింది. ఈ సమయంలో తత్కాల్ పాస్‌పోర్ట్ జారీ, ఎన్ఆర్ఐ సర్టిఫికెట్లు, ఈ-వీసాలు, సివిల్ ఐడీ గడువు ముగుస్తున్న వారికి స్వల్పకాలిక పాస్‌పోర్ట్ దరఖాస్తులను మాత్రమే స్వీకరిస్తామని పేర్కొంది. తాత్కాలిక ఆంక్షలు ఎత్తివేసే వరకు సాధారణ పాస్‌పోర్ట్, వీసా సేవల దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన ఉండదని స్పష్టం చేసింది. తదుపరి ప్రకటన వచ్చేవరకు కువైట్‌లోని అన్ని ఇండియన్ కాన్సులర్ అప్లికేషన్ సెంటర్లు కూడా మూసివేసే ఉంటాయని తెలిపింది. ఇదిలాఉంటే, ఇటీవల యూఏఈలోనూ కొన్ని రోజులపాటు భారత్ పాస్‌పోర్ట్, వీసా, ఇతర సర్వీసులు తాత్కాలికంగా నిలిచిపోగా.. కొత్త సర్వీస్ ప్రొవైడర్‌కు కాన్సులర్ సేవలు మారినందునే ఆ అంతరాయం ఏర్పడినట్లు సమాచారం.

# ఎడిటర్ వాయిస్


## పవన్ సీఎం.. జాతీయ పార్టీ ఆఫర్ ఏంటి?

పవన్ కళ్యాణ్ ఉప ముఖ్యమంత్రి హోదాలో ఉన్నారు. టెక్నికల్‌గా చూస్తే రాజ్యాంగంలో ఆ పదవి అన్నది లేదు, ఆయన మంత్రిగానే పరిగణించబడతారు. అయితే రాజకీయంగా హోదా మాత్రం చెప్పుకునేందుకు ఉంటుంది. ఇక పవన్ ఉప ముఖ్యమంత్రి అయిన కొత్తల్లో అయితే ఆయన అభిమానులు కానీ జనసైనికులు కానీ ఉప ముఖ్యమంత్రి అంటే ముఖ్యమంత్రికి ఒక అడుగు దూరమే అని సంబరపడ్డారు. నిజానికి ఉప ముఖ్యమంత్రికి ముఖ్యమంత్రికి అడుగు దూరం కాదు యోజనాల దూరం ఉందని రాజకీయ చరిత్ర నిరూపించిన నేపథ్యం ఉంది. ఇక తెలుగు రాష్ట్రాలలో కానీ దేశంలో చాలా చోట్ల కానీ ఉప ముఖ్యమంత్రి అయిన వారు ముఖ్యమంత్రి సీటుని పట్టిన దాఖలాలు బహు తక్కువగా ఉన్నాయి. దాంతో ఉప ముఖ్యమంత్రి అన్నది పొలిటికల్ గా చూస్తే ఒక అలంకార పదవి అన్నది కూడా స్థిరపడిపోయింది.

**విజయ్‌కి లక్కీ చాన్స్‌తోనే :** ఈ నేపథ్యంలో పొరుగున ఉన్న తమిళనాడులో సినీ స్టార్ విజయ్ ముఖ్యమంత్రి పదవిని అందుకున్నారు. అనూహ్యంగా ఆయన మెడలో గజమాల పడిపోయింది. రెండు బలమైన ద్రవిడ పార్టీలు ఉండగా మధ్యలో లేగ దూడలా నలిగిపోతాడు విజయ్ అనుకుంటే కాదని ఆ రెండు పార్టీలకు చెరో వైపునకు నెట్టేసి మరీ ముఖ్యమంత్రి సీటుని విజయ్ పట్టేశారు. దాంతో ఏపీలో కూడా నాటి నుంచే పవన్ మీద ఒత్తిడి పెరిగిపోతోంది అని అంటున్నారు. ఇక జనసేన నేతలు అభిమానుల మనసులో కూడా మన నాయకుడు సీఎం అయితే బాగుండు అన్నది ఉంది. అయితే పవన్ మదిలో ఏముందో అన్నది కూడా అందరి ఆలోచనగా ఉంది. పవన్ విషయమే తీసుకుంటే ఆయన తనకంటూ వ్యూహం ఉంది అన్నారు కాబట్టి ఆయన వైపు ఆశగా చూస్తున్నారు.

**కాంగ్రెస్ ఏమంటోంది :** ఇదిలా ఉంటే పవన్‌కి ఊహించని వైపు నుంచి సీఎం నీవే అంటూ ఒక పిలుపు వచ్చింది. కాంగ్రెస్ పార్టీతో చేతులు కలిపితే పవన్ మా సీఎం అభ్యర్థి అని కేంద్ర మాజీ మంత్రి చింతా మోహన్ గట్టిగానే ప్రకటించారు. పవన్ ని సీఎం చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుంది అని ఆయన అంటున్నారు. ఇది నిజంగా విచిత్రమైన ప్రతిపాదనగానే చూస్తున్నారు. ఎందుకంటే కాంగ్రెస్ గురించి ఎపుడూ పవన్ ఆలోచించలేదు. ఆయన జనసేన పెట్టిన దగ్గర నుంచి కూడా కాంగ్రెసేతర రాజకీయాలనే చేస్తూ వచ్చారు. ఇక బీజేపీకి ఆయన ప్రస్తుతం బహు దగ్గరగా ఉన్నారు. బీజేపీ పెద్దలు మోడీ అమిత్ షాలంటే కూడా ఎంతో గురి పవన్ కి అని చెబుతారు. అలాంటిది కాంగ్రెస్ నుంచి ఈ ప్రతిపాదన వస్తే జనసేన సీరియస్ గా తీసుకుంటుందా అన్నదే చర్చ.

**ఏమి బలం ఉందని అంటూ :** ఇక ఏపీలో చూస్తే వరసగా జరిగిన మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ డిపాజిట్లు తెచ్చుకోలేక చతికిలపడింది. 2029 ఎన్నికల నాటికి కూడా కాంగ్రెస్ కి పూర్వ వైభవం వస్తుందని ఎవరూ అనుకోవడం లేదని అంటున్నారు. ఈ నేపథ్యంలో జనసేన బీజేపీ టీడీపీతో ఉన్న కూటమిని వీడి కాంగ్రెస్ తో ఎలా చేతులు కలుపుతుంది అన్న చర్చ కూడా ఉంది. అయితే రాజకీయాల్లో ఎన్నో అనూహ్యమైన సంఘటనలు జరిగాయని చరిత్ర చెబుతోంది. ఈ రోజున హాస్యాస్పదంగా కనిపించినవి రేపటి రోజుల అహా అన్నట్లుగా అద్భుతాలుగా మారినవి కూడా ఉన్నాయి. మరి చింతా మోహన్ మాటలను లైట్ తీసుకున్నా రేపటి రోజున ఏమి జరుగుతుంది అన్నది అయితే తెలియదు అని అంటున్నారు. మొత్తానికి ఒక జాతీయ పార్టీ అయితే పవన్ ని సీఎం గా చేస్తామని చూస్తామని అంటోంది. ఇది రాజకీయంగా ఇప్పటికి అయితే సరదాగా చెప్పుకునే మాటగానే చూడాలని అంటున్నారు.



ఎడిటర్ : కె.సునీల్‌కుమార్

# క్రైమ్ వాయిస్

## ‘హైటెన్షన్’ తీగలూ కత్తిరించుకుపోయారు

### బీహార్‌లో మూడు గంటలు నిలిచిన రైళ్లు



**పట్నా, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యుత్తు ఇంజిన్లకు చోదక శక్తిని అందించే 25 వేల వోల్ట్‌ల ఓవర్‌హెడ్ హైటెన్షన్ ఎలక్ట్రిక్ వైరులో 100 మీటర్లను దొంగలు కత్తిరించుకుపోయిన ఆశ్చర్యకర ఘటన గురువారం బిహార్‌లో చోటుచేసుకుంది. నిత్యం రైళ్ల రాకపోకలతో బిజీగా ఉండే గయ-పట్నా రైలు మార్గంలో ఇది చోటుచేసుకుంది. దీంతో సుమారు మూడు గంటలపాటు రైళ్ల రాకపోకలు స్తంభించాయి. తెల్లవారుజామున సుమారు 3 గంటల ప్రాంతంలో ఈ దొంగతనం జరిగిందని తూర్పు మధ్య రైల్వే సీపీఆర్‌వో సరస్వతీ చంద్ర వెల్లడించారు. ఒక మార్గంలో రైళ్లకు విద్యుత్తు సరఫరా కాకపోవడంతో సింగిల్ లైన్ ద్వారా రైళ్లను నడపాల్సి వచ్చిందని తెలిపారు. రైల్వే సిబ్బంది ఉదయం 6.36 గంటలకు మరమ్మతులు పూర్తిచేసి రైళ్ల రాకపోకల్ని పునరుద్ధరించారు. దొంగతనానికి గురైన వైరు ఒక గోతిలో ఉండటాన్ని రైల్వే పరిరక్షణ దళం గుర్తించి స్వాధీనం చేసుకుంది. బాధ్యుల కోసం గాలిస్తున్నారు. రైల్వే ఓవర్‌హెడ్ విద్యుత్తు వైరు దొంగతనానికి గురికావడం బిహార్‌లో ఇది మొదటిసారి కాదు.

### ఖాతాదారులను మోసగించిన

## ఆల్మైటి జెనిసెస్ సంస్థ డైరెక్టర్ల అరెస్టు



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్ :** అధిక లాభాలు ఆశచూపి ఖాతాదారులను మోసగించిన వ్యవహారంలో కాకినాడలోని ఆల్మైటి జెనిసెస్ సంస్థ డైరెక్టర్లు మోజేష్, లలితాంబికను సర్పవరం పోలీసులు అరెస్టు చేశారు. రూ.లక్ష పెట్టుబడి పెడితే నెలకు రూ.15 వేల చొప్పున 10 నెలలు, రూ.12,500 చొప్పున మరో 10 నెలలు అసలు, లాభం కలిపి రూ.4 లక్షలు ఇస్తామని ఈ సంస్థ రూ.కోట్లలో సేకరించింది. కొన్ని నెలలు చెల్లించాక నిలిపేయడంతో ఇటీవల బాధితులంతా ఆల్మైటి జెనిసెస్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఆరుగురు ఖాతాదారులు సర్పవరం పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ప్రధాన నిందితుడు పిఠాపురానికి చెందిన పులుగు మోజేష్ పోలీసులకు చిక్కకుండా తిరుగుతున్నాడు. ఖాతాదారులను మోసగించాలనే..: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో ఈ సంస్థ 3 వేల మంది నుంచి సుమారు రూ.48కోట్లు సేకరించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి నుంచి ఖాతాదారులకు సుమారు రూ.37 కోట్ల మేర చెల్లింపులు నిలిపేసినట్లు సమాచారం. మోజేష్ బ్యాంకు ఖాతాల్లో తగిన నిల్వలు లేకపోవడం, ఆస్తులు కనిపించకపోవడంతో ఖాతాదారులను మోసగించాలనే ఈ సంస్థను నడుపుతున్నారని భావిస్తున్నారు. బాధితుల్లో పోలీసులూ ఉన్నారు. చాలామంది ప్రతినెలా వడ్డీకి వడ్డీ, అసలు రెండూ కలిపి ఇస్తున్నారని రూ.3 లక్షల నుంచి రూ.50లక్షల వరకు పెట్టుబడులు పెట్టేశారు. సంస్థ సిబ్బందితోనూ నిర్వాహకులు డబ్బులు కట్టించుకున్నారు. అదుపులోకి తీసుకున్న డైరెక్టర్లను పోలీసులు గురువారం విచారించారు. కాకినాడ కోర్టులో హాజరు పర్చనున్నారు.

## తెనాలి సమీప అంలకుదురులో దారుణం..



**తెనాలి, విశ్వం వాయిస్ న్యూస్ :** తెనాలి సమీప అంలకుదురు శ్రీనగర్ కాలనీలో అక్రమ సంబంధం అనుమానంతో భార్యను కత్తితో నరికి భర్త చేశాడు. మృతురాలు నూజండ్లకు చెందిన మన్నే సంధ్యారాణి. నిందితుడు తెనాలికి చెందిన నరేంద్ర బాబు అలియాస్ నాని. వివాహం జరిగి 10 ఏళ్లు.. ఇద్దరు కుమారులు. భార్యపై కత్తితో దాడి చేసి హత్య. అనంతరం మృతురాలి జుట్టు కత్తిరించిన నిందితుడు. ఇంటికి బయట నుంచి గడియ పెట్టి నేరుగా తెనాలి రూరల్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కత్తితో సహా లొంగిపోయిన భర్త.

## కరీంనగర్‌లో ఏసీబీ వలలో పంచాయతీరాజ్ ఏఈ



**కరీంనగర్, విశ్వం వాయిస్ న్యూస్ :** కరీంనగర్‌లో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు నిర్వహించిన ఆకస్మిక దాడిలో పంచాయతీరాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ (ఏఈ) పైడి సతీష్ లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. రూ.10 వేల లంచం తీసుకుంటూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.

### యువకుడి మర్మాంగాలపై దాడి చేసి

## హతమార్చిన స్నేహితులు



**హైదరాబాద్, విశ్వం వాయిస్ న్యూస్ :** హైదరాబాద్‌లోని పసుమాములలో గంజాయికి బానిసై, స్నేహితురాలికి అసభ్యకర మెసేజ్‌లు పంపిన సుహాస్ (22) అనే యువకుడిని అతని స్నేహితులు రాకేష్, పరుశురాం, రాజు, మరో వ్యక్తి కలిసి హత్య చేశారు. గంజాయి వ్యాపారంలో లావాదేవీల వివాదాలు, అమ్మాయి విషయంలో జరిగిన గొడవ కారణంగా ఈ హత్య జరిగినట్లు పోలీసులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున ఊరి శివారులోని మర్రి చెట్టు వద్దకు సుహాస్‌ను తీసుకెళ్లి, అతని మర్మాంగాలు నలిపి, చనిపోయేవరకు కొట్టి అక్కడే వదిలేసి నిందితులు పారిపోయారు. పోలీసులు ఒకరిని అరెస్ట్ చేసి, మిగతా వారి కోసం గాలిస్తున్నారు.



# విశ్వం వాయిస్
అవినీతిపై - అక్షర సమరం...

VISWAMVOICE TELUGU DAILY

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్లు



కాకినాడ జిల్లా



తూర్పు గోదావరి జిల్లా



డా. బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా



శనివారం, 11 జూలై, 2026

4

www.viswamvoice.com

సత్యం • సమగ్రం • సమూహ బాధ్యత — www.viswamvoice.com


# కాకినాడలో రూ.98.66 కోట్ల పెట్టుబడి మోసం!

## 'ఆల్మైటీ జెనెసిస్' పేరుతో స్థిర లాభాల వల

- 7,342 పెట్టుబడి నమోదుల ద్వారా భారీగా సొమ్ము సమీకరించినట్లు పోలీసుల వెల్లడి
- నిర్వాహక సంచాలకుడు పులుగు మోజేష్, సంచాలకురాలు సంఘనా లలిత అంబిక అరెస్టు
- ఆరు మడత నవోక యంత్రాలు, నాలుగు చదవాణులు, వాహనం, కీలక పత్రాల స్వాధీనం





వివరాలు వెల్లడిసున్న అదనపు ఎస్పీ డా. మహంతి కిషోర్ కుమార్

వెనుక వరుసలో నింధితులు, పోలీసు అధికరులు

**కాకినాడ, విశ్వం వాయిస్ ప్రతినిధి**

వాటాల విపణిలో పెట్టుబడులు పెట్టి నెలనెలా స్థిరమైన అధిక లాభాలు అందిస్తామని నమ్మించి, వేలాది మంది నుంచి భారీ మొత్తంలో సొమ్ము సేకరించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 'ఆల్మైటీ జెనెసిస్' సంస్థ వ్యవహారాన్ని కాకినాడ జిల్లా పోలీసులు వెలికితీశారు. ఈ సంస్థ ద్వారా మొత్తం రూ.98,66,92,943 మేర ఆర్థిక లావాదేవీలు జరిగినట్లు పోలీసుల ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఈ కేసులో సంస్థ నిర్వాహక సంచాలకుడు పులుగు మోజేష్, సంచాలకురాలు సంధనా లలిత అంబికలను సర్పవరం పోలీసులు అరెస్టు చేశారు. నిందితులను న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయ నిర్బంధానికి తరలించినట్లు అదనపు జిల్లా పోలీసు అధికారి డాక్టర్ మహంతి కిషోర్ కుమార్ వెల్లడించారు.

### స్థిర లాభాల పేరుతో ఆకర్షణ

కాకినాడ నగరంలోని జిల్లా క్రీడా మైదానం ఎదురుగా ఉన్న ఒక వాణిజ్య భవనంలో కార్యాలయం ఏర్పాటు చేసిన నిర్వాహకులు, 2023 జూలై నుంచి పెట్టుబడుల సేకరణ ప్రారంభించినట్లు పోలీసులు తెలిపారు. తక్కువ కాలంలోనే అధిక లాభాలు, నెలనెలా స్థిర ఆదాయం అందిస్తామని ప్రచారం చేయడంతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని పలువురు సంస్థలో సొమ్ము పెట్టినట్లు పేర్కొన్నారు. మొత్తం 7,342 పెట్టుబడి నమోదుల ద్వారా కోట్లాది రూపాయలు సమీకరించినట్లు దర్యాప్తులో గుర్తించారు. కొంతకాలం పాటు లాభాలు చెల్లించిన నిర్వాహకులు అనంతరం చెల్లింపులు నిలిపివేయడంతో బాధితుల్లో అనుమానాలు మొదలయ్యాయి. అసలు సొమ్ము కూడా తిరిగి రాకపోవడంతో బాధితులు సర్పవరం పోలీసులను ఆశ్రయించారు.

### రూ.37.74 కోట్ల చెల్లింపులు పెండింగ్

పోలీసుల వివరాల ప్రకారం సంస్థ ఇంకా 3,633 పెట్టుబడి ఖాతాలకు రూ.37,74,06,847 చెల్లించాల్సి ఉంది. బాధితుల సంఖ్య, పెట్టుబడుల వివరాలు, సంస్థ బ్యాంకు ఖాతాలు, నగదు బదిలీలు, ఆస్తుల కొనుగోళ్లపై సమగ్ర దర్యాప్తు కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

### ప్రత్యేక బృందాలతో దర్యాప్తు

బాధితుల ఫిర్యాదు మేరకు సర్పవరం పోలీసు కేంద్రంలో నేర నమోదు సంఖ్య 221/2026 కింద కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత అధికరణాలతోపాటు, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక సంస్థల డిపాజిటర్ల పరిరక్షణ చట్టం-1999లోని ఐదవ అధికరణం కింద అభియోగాలు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. కాకినాడ జిల్లా పోలీసు అధికారి జి.బిందు మాధవ్ ఆదేశాల మేరకు సర్పవరం వృత్త పరిశీలకుడు సి.హెచ్. ప్రకాష్, ఉప పరిశీలకులు ఎం.యేసుబాబు, జి.రాజ నరేంద్ర ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టాయి. నిందితుల నుంచి ఆరు మడత గణక యంత్రాలు, నాలుగు చరవాణులు, ఒక నాలుగు చక్రాల వాహనం, హామీ పత్రాలు, దినచర్య పుస్తకాలు, ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన కీలక దస్త్రాలు స్వాధీనం చేసుకున్నట్లు అధికా రులు తెలిపారు.

### నమ్మేలా చేసి... నట్టేట ముంచారు!

| | |
|---|---|
| మొత్తం ఆర్థిక లావాదేవీలు | రూ.98,66,92,943 |
| చెల్లించాల్సిన బకాయి | రూ.37,74,06,847 |
| మొత్తం పెట్టుబడి నమోదులు | 7,342 |
| చెల్లింపులు మిగిలిన ఖాతాలు | 3,633 |
| అరెస్టయినవారు | 2 (ఇద్దరు) |
| స్వాధీనం చేసుకున్నవి | 6 మడత గణక యంత్రాలు, 4 చదవాణులు, 1 వాహనం, కీలక పత్రాలు, హామీ పత్రాలు |

### స్వాధీనం చేసుకున్న సామాగ్రి



6 మడత గణక యంత్రాలు



4 చదవాణులు



ఒక నాలుగు చక్రాల వాహనం



హామీ పత్రాలు, దినచర్య పుస్తకాలు, కీలక దస్త్రాలు

### అధిక లాభాల ఆశలో మోసపోవద్దు

భారతీయ రిజర్వు బ్యాంకు, భారతీయ ప్రతిభూతులు-మారకపు మండలి అనుమతులు లేని సంస్థల్లో పెట్టుబడులు పెట్టవద్దని పోలీసులు సూచించారు. సంస్థల గుర్తింపు, అనుమతులు, ఆర్థికస్థితిగతులను పరిశీలించిన తర్వాతే పెట్టుబడి నిర్ణయం తీసుకోవాలని హెచ్చరించారు.

గమనిక: కేసు దర్యాప్తు దశలో ఉన్నందున, నిందితులపై ఉన్న ఆరోపణలు పోలీసుల వివరాలు మాత్రమే.

## దాహంతో ఉన్న ప్రజల సొమ్మును

# మంచినీళ్లలా మింగేస్తున్నారు

**26రోజులుగా సత్యసాయి మంచి నీటి కార్మికుల ధర్నా - పట్టించుకోని ప్రభుత్వం**

**త్రాగునీటి కష్టాలతో ఉన్న ప్రజలపై అధిక ధరలకు త్రాగు నీరు విక్రయిస్తున్న వ్యాపారులు**







**దేవీపట్నం, విశ్వంవాయిస్ న్యూస్ :** సత్య సాయి మంచి నీటి కార్మికులు ఆకలి కేకలు వేస్తుంటే..పంచ భూతాలలో ఒకటైన నీటిని అమ్ముకుంటూ ప్రజల దాహార్తిని సొమ్ము చేసుకొంటున్న వ్యాపారుల ఆగడాలకు అడ్డు కట్ట వెయ్యాలని ప్రజలు కోరుకుంటున్నారు. వివరాలలోకి వెళ్తే పోలవరం జిల్లా దేవీపట్నం మండల కేంద్రం ఇందుకూరుపేట గ్రామం లో 20 లీటర్ల త్రాగునీటిని 40/- రూపాయల అధిక ధరలకు విక్రయిస్తూ ఇందుకూరుపేటతో పాటు చుట్టుప్రక్కల గ్రామాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఒక వైపు పురుషోత్తపట్నం నుండి దేవీపట్నం మండలంతో పాటు మైదాన ప్రాంతాలకు సత్యసాయి మంచినీటి సరఫరా అందించే కార్మికులు గత 26 రోజులుగా జీతాల కొరకు రాజమహేంద్రవరంలో ధర్నాలు చేస్తుండడం తో మండలం లో త్రాగు నీరు కొరత ఏర్పడింది దీనిని అదునుగా చేసుకొన్న వ్యాపారులు అధిక ధరలకు త్రాగు నీటిని విక్రయిస్తున్నారు. మండల,పంచాయతీ అధికారుల పర్యవేక్షణ లోపించడం తో ఇటువంటి వ్యాపారులు మూడు పూలు, ఆరు కాయలుగా వ్యాపారాన్ని కొనసాగిస్తూ ప్రజల జేబులకు చిల్లు పెడుతున్న వ్యాపారులపై ఇప్పటికైనా అధికారులు స్పందించి స్వల్ప ధరలకు విక్రయాలు జరిపేలా చర్యలు తీసుకొని, వ్యాపార ప్రదేశాలలో ధరల పట్టికలను ఏర్పాటు చెయ్యాలని ప్రజలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

# వైయస్సార్సీపి మండల బీసీ సెల్ అధ్యక్షుడిగా సూరిశెట్టి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా కన్నెం







**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీ,ఎస్సీ విభాగాలకు కమిటీల్లో రెండు ప్రధాన సామాజిక వర్గాలకు సమ ప్రాధాన్యత కల్పించమని వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రాజానగరం మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా తెలిపారు.మండలంలో అన్ని డివిజన్లు, అన్ని గ్రామాల నుంచి అన్ని సామాజిక వర్గాలకు కమిటీల్లో ప్రాధాన్యత కల్పించానన్నారు. ఈ సందర్భంగా రాజామాట్లాడుతూకోరుకొండ మండలం వైఎస్ఆర్ సీపీ ఎస్సీసెల్ అధ్యక్షుడిగా కన్నెం శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా తాతపూడి చక్రవర్తి, పెనుగుల ప్రకాశం, ప్రధానకార్యదర్శులుగా కొయ్యన భీమరాజు, మంచాల రమణ, మట్టాడి బాపనయ్య, కొల్లి ఇజ్రాయిల్, రేగుమళ్ళ సూరిబాబు, కోరుమిల్లి రవి, గొల్ల అంబేద్కర్, పైడిమల్ల కిషోర్లను నియమించానన్నారు. వైఎస్ఆర్సిపి బీసీ మండల అధ్యక్షులుగా సూరిశెట్టి కుటుంబరావు, ఉపాధ్యక్షులుగా కొండా వీర వెంకటరావు, దోమాడ వర ప్రసాద్, ప్రధాన కార్యదర్శులుగా పిల్లి త్రిమూర్తులు, మేడిశెట్టి త్రిమూర్తులు, సంక వరపు సాధుబాబు, బాలిన దుర్గా ప్రసాద్, కార్యదర్శులుగా నేలపు రాంబాబు, ముసిడిపల్లి రామ్మోహన్, పూసర్ల రమేష్ లను ఎంపిక చేస్తామన్నారు. నియోజకవర్గంలోని అన్ని విభాగాల్లో కమిటీల నిర్మాణం పూర్తయిందని, ప్రతి సభ్యుడు ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై పోరాటానికి సంసిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, వివిధ అనుబంధ కమిటీలసభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


విశ్వం వాయిస్ విశ్వం VOICE TV

మా 'విశ్వం వాయిస్' వాట్సాప్ ఛానల్‌లో జాయిన్ అవ్వండి!

నిజాయితీ గల వార్తలు.. నిరంతర అప్‌డేట్స్!

- ⚡ బ్రేకింగ్ న్యూస్ అప్‌డేట్స్
- రోజువారీ తెలుగు దినపత్రిక PDF
- 🌎 అంతర్జాతీయ, జాతీయ వార్తలు
- 📊 విశ్లేషణాత్మక కథనాలు

VISWAM VOICE BREAKING NEWS

WhatsApp channel

మీ ఫోన్ కెమెరాతో స్కాన్ చేసి గ్రూపులో చేరండి

JOIN NOW

లింక్ ద్వారా కూడా జాయిన్ అవ్వండి:
https://whatsapp.com/channel/0029Va7zLL1E50Uhr9gpAR1E

మాతో పాటు మరిన్ని వార్తలు మరియు తాజా అప్‌డేట్స్ తెలుసుకోండి.

### పిచ్చుకలంకలో సీఎం పర్యటన ఏర్పాట్లను

# పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 13న ఆత్రేయపురం మండలం పిచ్చుకలంకలో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు వేగవంతమయ్యాయి. పర్యాటక రంగ అభివృద్ధికి సంబంధించిన పలు పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నట్లు అధికారులు తెలిపారు. పర్యటన ఏర్పాట్లను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోనసీమ జిల్లా కలెక్టర్, ఆర్ మహేష్ కుమార్, జిల్లా ఎస్పీ రాహుల్ మీనన్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. సభా ప్రాంగణం, వాహనాల పార్కింగ్ స్థలాలు, భద్రతా ఏర్పాట్లు, ప్రజలకు కల్పించాల్సిన సౌకర్యాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, రవాణా, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య ఏర్పాట్లు అందుబాటులో ఉంచాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. పిచ్చుకలంకను ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీఎం పర్యటనతో ఈ ప్రాంతంలో పర్యాటక రంగ అభివృద్ధి పనులకు మరింత ఊతం లభిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

### యేసుపాదం ఫౌండేషన్ చర్చ్ మందిర ప్రతిష్ఠ కార్యక్రమంలో

## పాల్గొన్న పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, అయినవిల్లి మండలం, సిరిపల్లి గ్రామంలో నిర్వహించిన యేసుపాదం ఫౌండేషన్ చర్చ్ మందిర ప్రతిష్ఠ కార్యక్రమంలో పి.గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ప్రార్థనా మందిరం ప్రజలకు ఆధ్యాత్మిక సేవలకు కేంద్రంగా నిలవాలని ఆకాంక్షిస్తూ, క్రైస్తవ సోదర సోదరీమణులకు తన శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం మరింత పెంపొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, చర్చ్ నిర్వాహకులు, క్రైస్తవ పెద్దలు, విశ్వాసులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ముమ్మిడివరంలో సర్ ప్రక్రియ వేగవంతం



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ముమ్మిడివరం నియోజకవర్గంలో 2,45,867 మంది ఓటర్లు ఉండగా, గురువారం నాటికి 1,82,236 (74.12శాతం) మంది ఓటర్ల వివరాలను డిజిటలైజేషన్ చేశారు. మిగిలిన వారి ఎన్యూమరేషన్ పత్రాల స్వీకరణకు బీఎల్వోలు క్షేత్రస్థాయిలో ఆరా తీస్తున్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియకు గడువు సమీపిస్తుండడంతో బీఎల్వోలు చకచకా ప్రక్రియ పూర్తి చేస్తున్నారు.. అయితే క్షేత్రస్థాయిలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ఒకే ఇంటికి నాలుగైదు సార్లు వెళ్లినా.. కొందరు ఓటర్లు దొరకడం లేదని వారు చెబుతున్నారు. కొన్ని గృహాలకు వేసి ఉండడంతో ఎన్యూమరేషన్ తాళాలు పత్రాలు ఇవ్వలేకపోతున్నామని బీఎల్వోలు వివరిస్తున్నారు. నియోజకవర్గంలో సుమారు 4,500 మందికి పైగా ఓటర్లు ఎన్యూమరేషన్ పత్రాలు తీసుకోలేదు. అయితే వారిలో మూడు వేలమందికి పైగా మృతులు ఉన్నట్లు బీఎల్వోలు గుర్తించారు. ఇతర ప్రాంతాలకు వలస వెళ్లి..అక్కడే ఓటు హక్కు పొంది, వివరాలను డిజిటలైజేషన్ చేయించుకున్న వారు 1300 మందికి పైగా ఉన్నట్టు లెక్క తేల్చారు.

## పళ్ళ శ్రీనివాస్‌కి వినతి పత్రం



**అంబాజీపేట విశ్వం వాయిస్ న్యూస్ :** విజయవాడ మంగళగిరి జాతీయ తెలుగుదేశం పార్టీ క్యాంప్ ఆఫీస్‌లో తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పళ్ళ శ్రీనివాస్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సి సెల్ కార్యనిర్వాహన కార్యదర్శి పెదపూడి శ్రీనివాస్ పళ్ళ శ్రీనివాస్‌ని కలసి దేశానికీ స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు పూర్తి అవుతున్న అమలాపురం పార్లమెంట్‌లో మాదిగలకు రాజకీయ ప్రాధాన్యత రాలేదని మా మాదిగ జాతికి జరిగిన రాజకీయ అన్యాయాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ అభివృద్ధి ప్రదాత మా ప్రియతమా జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదిగల పక్షపాతి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి అమలాపురం పార్లమెంట్ లో మాదిగలు తెలుగుదేశం పార్టీ అంటే సొంత కుటుంబంగా భావిస్తారని అనునిత్యం పార్టీ గెలుపుకోసం శ్రమిస్తారని పెద్దమనసుతో మాదిగలకు ఎమ్మెల్సీ పదవి కేటాయించి సట్టసభలకు పంపించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పళ్ళ శ్రీనివాస్ గారికి వినతి పత్రం సమర్పించిన పెదపూడి శ్రీనివాస్ ఈ సందర్భంగా పళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ కచ్చితంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెల్లి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా అమలాపురం పార్లమెంట్ లో ఉండబడే తెలుగుదేశం పార్టీ మాదిగ కుటుంబ సభ్యులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించే విదంగా నా వంతు కృషి చేస్తానని పళ్ళ శ్రీనివాస్ హామీ ఇచ్చారని పెదపూడి శ్రీనివాస్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేసారు.

### స్థానిక సంస్థల ఎన్నికలకు

## కూటమి శ్రేణులు సిద్ధం కావాలి

**రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, రాజోలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గొల్లపల్లి అమూల్య**



**రాజోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కూటమి శ్రేణులు సమన్వయంతో పనిచేసి విజయానికి కృషి చేయాలని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, రాజోలు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ గొల్లపల్లి అమూల్య పిలుపునిచ్చారు. రాజోలు నియోజకవర్గంలో 37వ వారపు " కేడర్ విత్ లీడర్" కార్యక్రమాన్ని శుక్రవారం తాటిపాక గ్రామంలోని జీఎస్ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ శ్రేణులు గ్రామస్థాయిలో సమన్వయంతో పనిచేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయాన్ని సులభంగా సాధించవచ్చని అన్నారు. గ్రామాల అభివృద్ధికి ఎమ్మెల్యేలు, ఎంపీలతో పాటు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధుల పాత్ర కూడా కీలకమని పేర్కొన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసి ఓటర్ల నమోదు ప్రక్రియను పటిష్టం చేయాలని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల కొనసాగింపుకు కూటమి అభ్యర్థులను గెలిపించేందుకు ప్రతి కార్యకర్త నడుం బిగించాలని పిలుపునిచ్చారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు, కూటమి నాయకుల నుంచి వినతులు, ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ ముదునూరి చినబాబురాజు, మండల పార్టీ అధ్యక్షుడు అడబాల సాయిబాబా, గొనిపాటి రాజు, ఆరుమిల్లి భాను, పులగం రమేష్, అనుచూరి సునీత రామపురుషోత్తం, కాండ్రేగుల సత్యనారాయణ, చెల్లింగి సత్యనారాయణ, సర్పంచులు కోటిపల్లి రత్నమాల, కడలి దుర్గాదేవి రాజేష్, చింతపల్లి నాగలక్ష్మి తదితర నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## ముమ్మిడివరం ఎస్సైగా బి.శివకృష్ణ బాధ్యతల స్వీకారం




**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ముమ్మిడివరం నూతన ఎస్సైగా బి.శివకృష్ణ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన డి.జ్వాలా సాగర్ అమలాపురం వీఆర్కు బదిలీ కావడంతో ఆయన స్థానంలో ఈయననియమితులయ్యారు. పి.గన్నవరం నుంచి బదిలీపై వచ్చిన శివకృష్ణకు పోలీస్ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజా సమస్యలపరిష్కారానికి తొలి ప్రాధాన్యం ఇస్తానని ఈ సందర్భంగా నూతన ఎస్సై వెల్లడించారు.

## ముమ్మిడివరం ఆసుపత్రి ప్రాంగణంలో పారిశుద్ధ్య పనులు



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ముమ్మిడివరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ప్రాంగణాన్ని మున్సిపల్ సిబ్బంది శుక్రవారం జేసీబీ సహాయంతో శుభ్రపరిచారు. ఆసుపత్రి భవనాల చుట్టూ పిచ్చి మొక్కలు, పొదలు దట్టంగా పెరిగిపోవడంతో వైద్య సిబ్బంది, రోగుల అభ్యర్థన మేరకు మున్సిపల్ కమిషనర్ రవివర్మ పర్యవేక్షణలో ఈ పనులు చేపట్టారు. సకాలంలో స్పందించి పొదలను తొలగించిన మున్సిపల్ అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన అధ్యాపకుల చేరిక

**నలుగురు రెగ్యులర్ అధ్యాపకులు, ఇద్దరు నాన్ టీచింగ్ సిబ్బంది బాధ్యతల స్వీకరణ**




**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతనంగా నలుగురు రెగ్యులర్ అధ్యాపకులు, ఇద్దరు రెగ్యులర్ నాన్ టీచింగ్ సిబ్బంది శుక్రవారం బాధ్యతలు స్వీకరించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నరసింహస్వామి తెలిపారు. గణితశాస్త్ర విభాగంలో వాడ్రేవు వెంకట కృష్ణమూర్తి, కామర్స్ విభాగంలో డాక్టర్ పాము చంద్రబోస్, ఇంగ్లీష్ విభాగంలో శ్రీమతి సి.హెచ్. నాగరాణి, తెలుగు విభాగంలో పి.శైలజ వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల నుంచి బదిలీపై చేరినట్లు వెల్లడించారు. అలాగే కంప్యూటర్ అప్లికేషన్స్, కంప్యూటర్ సైన్స్ విభాగాలకు మరో ఇద్దరు రెగ్యులర్ అధ్యాపకులు వారం రోజుల్లో విధుల్లో చేరనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులతో కలిసి నూతనంగా చేరిన అధ్యాపకులు సమన్వయంతో కళాశాల అభివృద్ధికి కృషి చేయాలని ప్రిన్సిపాల్ సూచించారు. కళాశాలకు నూతన అధ్యాపక పోస్టులు మంజూరు కావడానికి కృషి చేసిన స్థానిక ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావుకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.పెద్దిరాజు, అధ్యాపకులు డాక్టర్ బాలస్వామి, డాక్టర్ కరుణశ్రీ, త్రిమూర్తులు, శేఖర్, మురళీకృష్ణతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## చల్లపల్లిలో దొంగతనం.. ఆధారాల సేకరణలో క్లూస్ టీం



**చల్లపల్లి, విశ్వం వాయిస్ న్యూస్ :** చల్లపల్లిలోని ఓ ఇంటిలో జరిగిన చోరీపై పోలీసులు కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాలిలా.. చల్లపల్లికి చెందిన నరసింహమూర్తి ఇంటిలో నిన్న ఏసీ బాగు చేసేందుకు ఇద్దరి టెక్నీషియన్లు వచ్చి వెళ్లిన తర్వాత రు.3.80లక్షల నగదు, నాలుగు బంగారు రింగ్స్ కనిపించలేదు. చోరీ జరిగిందని గుర్తించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్సై జానీ బాష, సిఐ ప్రశాంత్ కుమార్, క్లూస్ టీం ఇవాళ ఇంటిని పరిశీలించి ఆధారాలను సేకరించారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం ఎమ్మెల్యే




**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా అమలాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు శుక్రవారం అమలాపురం హౌసింగ్ బోర్డు కాలనీలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజక వర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల సమస్యలను ఎమ్మెల్యే స్వయంగా అడిగి తెలుసుకుని వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మొత్తం 57 అర్జీలను స్వీకరించిన ఆయన, వాటిని సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆనందరావు మాట్లాడుతూ ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వేగంగా పరిష్కరించేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిరంతరం నిర్వహిస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు అందుబాటులో ఉండే పాలనను అందిస్తూ, ప్రతి సమస్యకు ప్రాధాన్యతనిస్తూ పరిష్కారం చూపడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, అధికారి జయ వెంకటలక్ష్మి, పెచ్చెట్టి విజయలక్ష్మి, కర్రి దత్తుడు, నల్లా చిట్టిబాబు, కార్యకర్తలు, అధికారులు మరియు ప్రజలు పాల్గొన్నారు.

## యేసుపాదం ఫౌండేషన్ చర్చ్ మందిర ప్రతిష్ఠలో పాల్గొన్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ



**అయినవిల్లి, విశ్వం వాయిస్ న్యూస్:** డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలం సిరిపల్లి గ్రామంలో యేసుపాదం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన చర్చ్ మందిర ప్రతిష్ఠ మహోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పి. గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన ప్రార్థనా మందిరం ఆధ్యాత్మిక సేవలకు కేంద్రంగా నిలిచి ప్రజల్లో ప్రేమ, శాంతి, సౌభ్రాతృత్వం మరింత పెంపొందాలని ఆకాంక్షిస్తూ క్రైస్తవ సోదర సోదరీమణులకు శు భాకాంక్షలు తెలిపారు. స్థానిక పాస్టర్ బిషప్ పి. యేసుపాదం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ప్రతిష్ఠ కార్యక్రమంలో బిషప్ అంబటి సామ్యూల్ రాజు, రెవ. పి. ఆనంద ప్రసాద్, రెవ. పి. కరుణ కుమార్, బిషప్ బి. ఎబినేజర్, బిషప్ పి. రత్నరాజు, రెవ. కె. సత్యానందం, రెవ. క్రిస్టాఫర్, రెవ. పి. బాలస్వామి తదితరులు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, చర్చ్ నిర్వాహకులు, క్రైస్తవ పెద్దలు, విశ్వాసులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

కాకినాడ
జిల్లా ఎడిషన్

శనివారం, 11 జూలై 2026
www.viswamvoice.com





### ఏపీ తొలి మోడల్ పుష్కర గ్రామంగా

# తీపర్రును తీర్చిదిద్దుతాం

**గోదావరి పుష్కరాల నేపథ్యంలో తదేకం ఫౌండేషన్ సహకారంతో 'తీపర్రు'ను మోడల్ విలేజ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయం**

**తీపర్రులో 'మా గోదావరి సంకల్ప్' కార్యక్రమాన్ని ప్రారంభించనున్న మంత్రి కందుల దుర్గేష్**





**నిడదవోలు, విశ్వం వాయిస్ న్యూస్ :** రాబోయే 2027 గోదావరి పుష్క రాలను పురస్కరించుకుని తదేకం ఫౌండేషన్ సహకారంతో నిడదవోలు నియోజకవర్గంలోని 'తీపర్రు' గ్రామాన్ని ఆదర్శ పుష్కర గ్రామంగా, స్థానిక ఘాట్‌ను మోడల్ ఘాట్‌గా తీర్చి దిద్దాలని నిర్ణయించినట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కందుల దుర్గేష్ వెల్లడించారు. ఈ మేరకు తదేకం ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 3 గం.లకు తీపర్రు గ్రామంలో నిర్వహించనున్న "మా గోదావరి సంకల్ప్" కార్యక్రమానికి మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా హాజరై అధికారికంగా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. తీపర్రు మోడల్ విలేజ్ పనులను సం క్రాంతి నాటికి పూర్తి చేసే లక్ష్యంతో చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. అదే విధంగా గోదావరి తీరంలో ప్రతి గ్రామంలో ఈ తరహా అమలు చేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షకు అనుగుణంగా తీపర్రు ఘాట్‌ను మోడల్ ఘాట్‌గా ఎలా సిద్ధం చేయాలి, అలాగే నీరి అనే కేంద్ర ప్రభుత్వ సంస్థ సహకారంతో అన్ని ప్రభుత్వ శాఖలను సమన్వయం చేసుకుంటూ గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత, కాలుష్య రహిత ప్రాంతంగా ఎలా మార్చాలనే దానిపై ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తదేకం ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. అందులో భాగంగా గ్రామ చెరువు పునరుద్ధరించడం, నీటి గుర్రపు డెక్క తొలగించడం వంటి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వివరించారు. గ్రామంలో ఫ్లెక్సీలు లేకుండా ప్లాస్టిక్ రహిత ప్రచారానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు. అదే విధంగా యాత్రికులు, పర్యాటకులు తమ గోదావరి దర్శనాన్ని గుర్తుంచుకునేలా "ఐ లవ్ గోదావరి మా తీపర్రు" పేరుతో రెండు సెల్ఫీ పాయింట్స్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు.25 హోమ్ స్టేలకు సన్నాహాలు చేస్తామన్నారు. అంతేగాక "తీపర్రు గ్రామంలో ఆధ్యాత్మిక శోభ విలసిల్లేలా, స్థానిక పర్యాటక రంగాన్ని బలోపేతం చేసేలా కార్యక్రమాలు చేపట్టనున్నాం.పర్యావరణ అనుకూల గోదావరి పుష్కరాలపై అవగాహన కల్పించేలా ప్రభుత్వ సలహాదారు చాగంటి కోటేశ్వరరావు సలహాలు, సూచనలతో ముందుకు వెళ్తాం. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటాం. స్థానికంగా ఉన్న కాలువలో కయాకింగ్ తరహా అడ్వెంచరస్ స్పోర్ట్స్ ను ప్రవేశపెడతాం. ఘాట్ వెంబడి వీధి దీపాలు, హెరిటేజ్ స్ట్రీట్ లను అభివృద్ధి చేస్తాం. ఈ ఘాట్ ఎంపికలో స్థానిక గ్రామస్థుల నుంచి అద్భుతమైన మద్దతు, స్వచ్ఛంద సహకారం లభించాయి. త్వరలోనే ఈ ఘాట్, విలేజ్‌కు సంబంధించిన ప్రత్యేక లోగో, స్లోగన్ మరియు స్థానిక చరిత్రను వెలికితీసి ప్రజల్లోకి తీసుకెళ్తాం. రవాణా సౌకర్యాలు మెరుగ్గా ఉండటం వల్లే తొలి ప్రాధాన్యతగా తీపర్రు ఘాట్‌ను ఎంచుకున్నాం. దాతల సహకారంతో ఇక్కడ మరిన్ని మౌలిక వసతులు కల్పిస్తాం. ఇదే స్ఫూర్తితో రాబోయే రోజుల్లో మిగిలిన ఘాట్లను కూడా అభివృద్ధి చేస్తాం." అన్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా "మా గోదావరి సంక్రాంతి-2027" పేరిట రానున్న జనవరి నాటికి తీపర్రు నమూనాతో ముక్కామల, ముక్తేశ్వరం, కుండలీశ్వరం, కొవ్వూరు తదితర గోదావరి పరివాహక ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి చేయనున్నామన్నారు. అదే విధంగా తాము చేపట్టనున్న కార్యక్రమాలను 24 నవంబర్ న కార్తీక పౌర్ణమి సందర్భంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యవేక్షించనున్నారని, 2027 జనవరిలో సీఎం చంద్రబాబునాయుడు పరిశీలించనున్నట్లు తెలిపారు. తీపర్రు ఘాట్ అభివృద్ధి చేసేందుకు మంత్రి కందుల దుర్గేష్ చొరవ, సహకారం బాగుందని కొనియాడారు. 2014 నుండి తదేకం ఫౌండేషన్ తరపున సామాజిక సేవ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ..2027 గోదావరి పుష్కరాలను కూటమి ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పుష్కరాల నాటికి నిడదవోలు నియోజకవర్గంలోని పలు ఘాట్లను సుందరీకరించి, భక్తులకు ఎలాంటి లోటు లేకుండా సకల వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ క్రమంలో తీపర్రు ఘాట్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు ముందుకు వచ్చిన తదేకం ఫౌండేషన్ నిర్వాహకులను ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అభినందించారు. స్థానిక పుష్కర ఘాట్లను కాలుష్య రహితంగా, ప్లాస్టిక్ రహితంగా నిర్వహించేందుకు ప్రభుత్వం తరపున తగిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తామన్నారు. ఏ ఘాట్ లో స్నానం చేసినా అదే పుణ్య ఫలం లభిస్తుందని మంత్రి దుర్గేష్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. పుష్కరాలకు ముందే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజమహేంద్రవరం సంకల్పం "స్వచ్ఛ గోదావరి-పవిత్ర పుష్కరాలను" క్షేత్రస్థాయిలో నిజం చేసే ఆదర్శ గ్రామంగా తీపర్రును నిలుపుతామని స్పష్టం చేశారు.

## 'గ్రహాంతర ప్రేమికుడు' ఓటీటీ చిత్రం ఫస్ట్ లుక్

**ట్రైలర్ విడుదల చేసిన సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రముఖ యూట్యూబర్, క్రియేటివ్ డైరెక్టర్ స్టైల్ రవి తెరకెక్కిస్తున్న వినూత్న ఓటీటీ చిత్రం 'గ్రహాంతర ప్రేమికుడు'. సినీ చరిత్రలోనే ఒక మైండ్‌బ్లోయింగ్ ప్రయోగంగా రాబోతున్న ఈ సినిమా ఫస్ట్ లుక్, ట్రైలర్‌ను రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం వెలగపూడి సచివాలయంలో ఘనంగా విడుదల చేశారు."విశ్వంలో ఏలియన్స్ ఉనికిపై ప్రపంచవ్యాప్తంగా సైంటిస్టులు రీసెర్చ్ చేస్తున్నారు. ఇలాంటి టైంలో ప్రజలను ఆలోచింపజేసే కథాంశంతో వస్తున్న 'గ్రహాంతర ప్రేమికుడు' ఒక అద్భుత ప్రయోగం. ఏలియన్స్‌తో మానవాళికి ముప్పా? మేలా? అనే పాయింట్ చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంది. ఇలాంటి కొత్త కంటెంట్‌తో వచ్చే దర్శకులకు, ఏపీలో సినిమా తీసే ప్రతి ఒక్కరికీ కూటమి ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుంది" అని చిత్ర యూనిట్‌ని మంత్రి దుర్గేష్ అభినందించారు.దర్శకులు దిలీప్ రాజా ఆధ్వర్యంలో చిత్ర యూనిట్ ఈ కార్యక్రమంలో పాల్గొంది. ఈ సందర్భంగా దర్శకులు దిలీప్ రాజా ఆధ్వర్యంలో ఈ చిత్ర యూనిట్ మంత్రి దుర్గేష్‌ను కలిశారు. త్వరలోనే ఈ చిత్రం నేరుగా ఓటీటీ స్క్రీన్స్‌పైకి వచ్చి థ్రిల్ చేయనుందన్నారు. "భూమి ట్రాన్సిట్ జోన్‌లో 1,715 నక్షత్రాలు ఉన్నాయనే సైంటిఫిక్ రీసెర్చ్ ఆధారంగా ఈ కథను సిద్ధం చేశాం. విశ్వకాంతి వేగంతో ఏలియన్స్ ప్రయాణించే విజువల్స్ ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇస్తాయి. ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్), హై-ఎండ్ విజువల్ ఎఫెక్ట్స్, టాప్ నాచ్ కంప్యూటర్ గ్రాఫిక్స్ సాయంతో అంతర్జాతీయ సాంకేతిక ప్రమాణాలతో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాం." అని సినిమాపై ఉన్న నమ్మకాన్ని దర్శకుడు స్టైల్ రవి వ్యక్తపరిచారు.ఈ చిత్రంలో భవానీ కపూర్, రమ్య రాథోడ్, సముద్రాల శ్రీధర్ శర్మ, రమేష్ వర్మ, వారణాసి పాత్రుడు, యశ్వంత్ చంద్ర, మల్లెపాడు రమేష్, సైదులు తదితరులు నటిస్తున్నారు. నిర్మాతగా ఎలిజబెత్ (కెనడా) వ్యవహరించగా డీవోపీ ప్రకాష్ జైన్ (రాజస్థాన్), ఎడిటర్ ఆంధ్రు అలెక్సా, ఏఐ కంపోజర్ బెంజమిన్ వియర్, కంప్యూటర్ గ్రాఫిక్స్ ను అలెక్సా తెరకెక్కించారు.

## ఆర్టీఐ నిబంధనల అమలులో నిర్లక్ష్యం సహించం

**ఉల్లంఘనలకు పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తప్పవు : రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ సజ్జా శ్రీనివాసరావు**

**గొల్లపూడి, విశ్వం వాయిస్ న్యూస్ :** సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) లోని సెక్షన్ 4 (1) (బి) నిబంధనలను ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో తప్పనిసరిగా అమలు చేయాలని, చట్టం అమలులో ఎలాంటి నిర్లక్ష్యాన్నీ సహించబోమని రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ సజ్జా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ఆర్టీఐ చట్టం అమలుపై శుక్రవారం విజయవాడ రూరల్‌లోని గొల్లపూడిలో ఉన్న పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కార్యాలయం, గొల్లపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంతోపాటు డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ కార్యాలయం, బందరు రోడ్డులోని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) కార్యాలయాలను సందర్శించి, ఆర్టీఐ చట్టం అమలు తీరును పరిశీలించి, సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఆయా కార్యాలయాల్లో నిర్వహిస్తున్న ఆర్టీఐ రిజిస్టర్లు, రికార్డులు, పౌరులకు అందిస్తున్న సమాచార వ్యవస్థను పరిశీలించి అధికారులకు తగిన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాన సమాచార కమిషనర్ మాట్లాడుతూ ఆర్టీఐ చట్టం ప్రభుత్వ ఆఫీసుల్లో ఏవిధంగా అమలు అవుతుందో పరిశీలనలో భాగంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. గత కొంతకాలంగా రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్టీఐ నిబంధనలు సక్రమంగా అమలు కావడం లేదంటూ కమిషన్‌కు పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్లు, మొదటి అప్పీలేట్ అథారిటీల వివరాలతో కూడిన నేమ్ బోర్డులు ఏర్పాటు చేయకపోవడం, జాబ్ చార్టులు, సిటిజన్ చార్టర్లను ప్రదర్శించకపోవడం వంటి లోపాలను రాష్ట్రవ్యాప్తంగా గుర్తించినట్లు పేర్కొన్నారు. ఈ పరిస్థితులను సరిదిద్దేందుకు రాష్ట్ర సమాచార కమిషన్ ప్రత్యేక కార్యాచరణ చేపట్టిందని తెలిపారు. ఇందులో భాగంగా సమాచార కమిషనర్లు ఒక్కొక్కరికి రెండు జిల్లాల చొప్పున బాధ్యతలు అప్పగించి, ప్రభుత్వ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించేలా చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఆర్టీఐ చట్టంపై పూర్తి అవగాహన పెంపొందించడం, చట్టాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా అమలు చేయించడమే ఆకస్మిక తనిఖీల ప్రధాన ఉద్దేశం అని ఆయన తెలిపారు. తనిఖీల్లో నిర్లక్ష్యం, విధి నిర్వహణలో లోపాలు లేదా నిబంధనల ఉల్లంఘనలు గుర్తిస్తే సంబంధిత అధికారులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ కె. రామచంద్ర మోహన్ దేవాదాయ శాఖలో ఆర్టీఐ చట్టం అమలు తీరును రాష్ట్ర ప్రధాన సమాచార కమిషనర్ కు వివరించారు. అలాగే గొల్లపూడి గ్రామ పంచాయతీ, డైరెక్టరేట్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు అందించిన వివరాలు, రికార్డులను పరిశీలించిన ప్రధాన సమాచార కమిషనర్ సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఏపీపీఎస్సీ చైర్మన్ ప్రొఫెసర్ సి. శశిధర్, కార్యదర్శి పట్టంశెట్టి రవి సుభాష్, గొల్లపూడి పంచాయతీ కార్యదర్శి చింతలమ్మ, దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయంలో పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ వీవీఎస్‌కే ప్రసాద్, జాయింట్ కమిషనర్ రత్నరాజు, సంబంధిత శాఖల అధికారులు, పాల్గొన్నారు.

### పీజీఆర్ఎస్‌లో ప్రజల వినతులు స్వీకరించిన

## గుత్తుల సాయి, సాగిరాజు సూరిబాబు



**ముమ్మిడివరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ముమ్మిడివరం నియోజకవర్గంలోని మురమళ్ళలో శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుత్తుల సాయి, ఐ.పోలవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు సాగిరాజు సూరిబాబు ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, రెవెన్యూ, సంక్షేమం, మౌలిక సదుపాయాలకు సంబంధించిన సమస్యలపై అర్జీలు సమర్పించారు. ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని నాయకులు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,పార్టీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు మరియు అర్జీదారులు పాల్గొన్నారు.

### ద్రాక్షారామం మార్కెట్ అగ్ని ప్రమాద బాధితులకు

## రామచంద్రపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ చేయూత

**రూ.1.72 లక్షల మానవతా విరాళం అందజేత**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** ద్రాక్షారామం మార్కెట్‌లో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో నష్టపోయిన వ్యాపారులను ఆదుకునేందుకు ది.రామచంద్రపురం ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో రూ.1.72 లక్షలు (1,72,316) ఆర్థిక సహాయాన్ని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంకు అందజేశారు. అగ్ని ప్రమాదంలో నష్టపోయిన మొత్తం 48 మంది బాధిత వ్యాపారులకు ఈ సహాయాన్ని అందించేందుకు ది. ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు ముందుకు వచ్చారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపుమేరకు వ్యాపారులను ఆదుకోవడం సామాజిక బాధ్యతగా భావించి ఈ సహాయ కార్యక్రమాన్ని చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ అగ్ని ప్రమాద బాధిత కుటుంబాలకు అండగా నిలిచిన ది ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. బాధితులకు అందిన ప్రతి రూపాయి వారి పునరావాసానికి ఉపయోగపడేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కొవ్వూరి తాతారెడ్డి, సెక్రటరీ పసుపులేటి వీర వెంకట సత్యనారాయణ మూర్తి, ఉపాధ్యక్షులు కంచుమర్తి బాబురావు, ది. రామచంద్రపురం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## జనతా వారధిలో ప్రజా సమస్యల వెల్లువ



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** 'మీ సమస్య... మా బాధ్యత' అనే నినాదంతో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా భారతీయ జనతా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న 'జనతా వారధి' కార్యక్రమాన్ని స్థానిక క్వారీ ఏరియాలోని పార్టీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజల నుండి వినతులు స్వీకరించారు. చాగలనాడు కాలువ నీటి విడుదల, గ్రామంలో డ్రైనేజీ, రోడ్లు, డంపింగ్ యార్డ్ తదితర సమస్యలపై పలు వినపత్రాలు వచ్చాయి. కొన్ని సమస్యలను తక్షణమే అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిష్కరించారు.ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఈ కార్యక్రమం కొనసాగుతోందని తెలియజేశారు. ప్రజాసేవే పరమావధిగా,ప్రతి సమస్యకు పరిష్కారం చూపే దిశగా నిరంతరం భారతీయ జనతా పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమ జోనల్ ఇన్చార్జ్ బొమ్మలు దత్తు, జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర, జనతా వారధి జిల్లా జట్టు కృష్ణంరాజు, యానాపు ఏసు, స్వామి సూర్య కిరణ్,మీనాక్షి జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వెండి పతక విజేత దాక్షిణ్యను

## అభినందించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**మరిన్ని విజయాలు సాధించాలని, రాష్ట్రానికి కీర్తి తెచ్చిన స్కేటర్ దాక్షిణ్యకు మంత్రి అభినందనలు**



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల గోవాలో జరిగిన 8వ బ్రాండీ ఫెడరేషన్ కప్ స్కేటింగ్ పోటీల్లో రాష్ట్రానికి వెండి పతకం సాధించిన విజయవాడకు చెందిన సి.హెచ్.వి. దాక్షిణ్య అమరావతి సచివాలయంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి దాక్షిణ్యను అభినందించి, భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరిన్ని విజయాలు సాధించి రాష్ట్రానికి, దేశానికి మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బిగ్ చాంపియన్స్ స్కేటింగ్ అకాడమీ కోచ్ షేక్ ఖాదర్ భాష మాట్లాడుతూ, దాక్షిణ్య అతి చిన్న వయసులోనే స్కేటింగ్‌లో 35 కిలోమీటర్ల మేర ప్రదర్శన చేసి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడంతో పాటు రెండు జాతీయ అవార్డులు అందుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాక్షిణ్య తల్లిదండ్రులు సి.హెచ్. సంపత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్
శనివారం, 11 జూలై 2026
www.viswamvoice.com






### న్యాయ సేవలు పారదర్శకంగా

# ప్రజలకు అందుబాటులో తేవడమే లక్ష్యం

## రాయవరం మండల కేంద్రంలో ఘనంగా ప్రారంభమైన 'లలిత అసోసియేట్స్'






**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** ప్రజలకు చట్టపరమైన అవగాహన పెంపొందించడంతో పాటు, న్యాయసేవలను పారదర్శకంగా, అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో లలిత అసోసియేట్స్ సంస్థను ప్రారంభించినట్లు వెదురుపాక గ్రామానికి చెందిన యువ పారిశ్రామికవేత్త సత్తి వరప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రమైన రాయవరంలో 'లలిత అసోసియేట్స్' కార్యాలయం శుక్రవారం ఘనంగా ప్రారంభించబడింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రాంతీయ ప్రముఖులు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, న్యాయవాదులు, పలువురు ఆహ్వానితులు హాజరై సంస్థ నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వర్తమానికులు విజయ్ ప్రసాద్ రెడ్డి, రాయవరం గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉండవల్లి రాంబాబు, వాలంటరీ బ్లడ్ అండ్ ఐ డోనర్స్ అధ్యక్షులు వెలగల ఫణి కృష్ణారెడ్డి లు హాజరయ్యారు. ప్రారంభోత్సవం అనంతరం అతిథులు కార్యాలయాన్ని సందర్శించి సంస్థ అందించనున్న సేవలపై నిర్వాహకులతో చర్చించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో ప్రజలు న్యాయపరమైన సమస్యలకు సరైన మార్గదర్శకత్వం కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో రాయవరం మండల కేంద్రంలో లలిత అసోసియేట్స్ ప్రారంభం కావడం అభినందనీయమని పేర్కొన్నారు. ముగ్గురు అనుభవజ్ఞులైన న్యాయవాదుల సేవలతో భూమి వివాదాలు, ఆస్తి సంబంధిత వ్యవహారాలు, సివిల్, క్రిమినల్, కుటుంబ, రిజిస్ట్రేషన్, ఒప్పందాలు తదితర న్యాయపరమైన అంశాల్లో ప్రజలకు నాణ్యమైన సలహాలు, సేవలు అందుబాటులో ఉంటాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు చట్టపరమైన అవగాహన పెంపొందించడంతో పాటు, న్యాయసేవలను పారదర్శకంగా, అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ సంస్థ ను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలపగా, మండల ప్రజలకు ఇది ఒక విశ్వసనీయ న్యాయ సేవా వేదికగా నిలవాలని అతిథులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు, మిత్రులు, వెదురుపాక గ్రామ పెద్దలు, శ్రేయోభిలాషులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సత్తి వరప్రసాద్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు.

# రఘుదేవపురంలో వృద్ధ దంపతులపై దాడి

### జెసిబితో ఇల్లు కూల్చి వేత



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామంలో దారుణ ఘటన చోటు చేసుకుంది. సమాజంలో అణగారిన, బలహీన, వర్గాలకు చెందిన వృద్ధ దంపతులను లక్ష్యంగా చేసుకుని వారికున్న కొద్దిపాటి ఆసరాను సైతం లాక్కోవాలనే దురుద్దేశంతో ఒక భూస్వామి జెసిబి తో దాడికి తెగబడ్డాడు. వారు నివాసం ఉన్న రేకుల షెడ్డును ధ్వంసం చేయటమే కాకుండా ప్రాణాలతో ఉండగానే వారిపై హత్యాయత్నానికి పాల్పడడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది .ఈ దాడి నుండి ప్రాణభయంతో తప్పించుకున్న బాధితులు పోలీస్ స్టేషన్కు పరుగులు తీసి న్యాయం చేయాలంటూ సబ్ ఇన్స్పెక్టర్కు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు.బాధితుల కథనం ప్రకారం రఘుదేవపురం గ్రామానికి చెందిన కాపెల్లి కృష్ణ( 77 )కాపెల్లి నాగమణి దంపతులు మేదర కులానికి చెందిన అత్యంత పేద కుటుంబం. రాజు గారి గార్డెన్స్ ప్రక్కన డోర్ నెంబర్ 13–352సర్వే నెంబర్ 50 –1 జు లో గల33 చదరపు గజాల స్థలంలో గత 30 సంవత్సరాలుగా ఒక రేకుల షెడ్డు వేసుకుని నివాసం ఉంటున్నారు. నాగమణి పేరట రిజిస్టర్ దస్తావేజు నెంబర్ (669/2026)కూడా ఉంది. అంతేకాకుండా గత మూడు దశాబ్దాలుగా కృష్ణ పేరట విద్యుత్ కనెక్షన్,ఇంటి పన్ను సైతం సక్రమంగా చెల్లిస్తూ చట్టబద్ధంగా జీవనం సాగిస్తున్నారు .వారు సంపాదించుకున్న జీవితకాల ఆస్తి ఆశ్రయం ఆ చిన్న రేకుల షెడ్డే.అయితే వీరి ఇంటి ప్రక్కన ఉన్న రాజుగారు గార్డెన్స్ యజమాని చిన కొండేపూడి గ్రామానికి చెందిన అడ్డాల హరికృష్ణ రాజు గురువారం సాయంత్రం సుమారు 6 గంటల సమయంలో తన అనుచరులు భారీ మంది బార్బలంతో, ఒక జెసిబి వాహనాన్ని తీసుకువచ్చివృద్ధ దంపతులు ఇంట్లోనే ఉండగా ఒక్కసారిగా రేకుల షెడ్ను కూల్చడం ప్రారంభించాడు. లోపల ఉన్న వృద్ధ దంపతులు తీవ్ర భయాందోళనలకు గురై చనిపోతామనే భయంతో ప్రాణాల అరచేతిలో పెట్టుకుని బయటకు పరుగులు తీశారు. అంతటితో ఆగకుండా హరికృష్ణ రాజు మరియు అతని అనుచరులు ఆ వృద్ధ దంపతులు నిర్దాక్షిణ్యంగా కొట్టి బయటికి లాగేసారు.వృద్ధులని కూడా చూడకుండా అత్యంత క్రూరంగా ప్రవర్తిస్తూ వారి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలనే ప్రయత్నం చేశారని బాధితులు కన్నీరు మున్నీరయ్యారు. వృద్ధ దంపతులపై ఇలాంటి దౌర్జన్యం జరగడం పట్ల స్థానిక ప్రజలు ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా వారి స్థలానికి, ప్రాణాలకు పూర్తి రక్షణ కల్పించేలా పోలీస్, రెవెన్యూ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు ప్రజా సంఘాలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.


# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన

## పుష్కర్ నగర్లు, పార్కింగ్ ప్రాంతాలు, హోల్డింగ్ ఏరియాలను ముందస్తుగా గుర్తించిన జిల్లా యంత్రాంగం



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** రానున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉం చుకుని భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన పుష్కర్ నగర్లు, పార్కింగ్ స్థలాలు, హోల్డింగ్ ఏరియాలను ముందస్తుగా గుర్తించే కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనా, పుష్కర్ డిప్యూటీ కలెక్టర్ మహేష్తో పాటు వివిధ శాఖల అధికారులు శుక్రవారం రాజమహేం ద్రవరం, కొవ్వూరు ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఉదయం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభమైన ఈ పర్యటనలో అధికారులు క్షేత్రస్థాయిలో పరిస్థితులను పరిశీలించి, పుష్కరాల సమయంలో భారీ సంఖ్యలో వచ్చే భక్తుల రాకపోకలు, ట్రాఫిక్ నిర్వహణ, పార్కింగ్, తాత్కాలిక వసతి, హోల్డింగ్ ఏరియాల ఏర్పాటు తదితర అం శాలపై ప్రాథమిక అంచనాకు వచ్చారు. ఈ సందర్భంగా ఆటోనగర్, జీఎస్ఎల్ వెనుక ప్రాంతం, దేవాన్ చెరువు జీరో పాయింట్, కేశవ హాస్పిటల్ రోడ్, గమన్ వంతెన – కాతేరు అండర్పాస్ ప్రాంతం, కాతేరులోని సీటీఆర్ఐ భూములు, వ్యవసాయ కళాశాల సమీప ప్రాంతం, తిరుమల బస్ గ్రౌండ్, తిరుమల పాపయ్య నగర్ సమీప ప్రాంతాలను అధికారులు పరిశీలించారు. అనంతరం కొవ్వూరు చేరుకుని అక్కడ నుంచి తిరిగి రాజమహేంద్రవరం చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పార్కింగ్, హోల్డింగ్ ఏరియాలు, పుష్కర్ నగర్ల ఏర్పాటుకు ఉన్న అవకాశాలను సమీక్షించారు. అలాగే ట్రాఫిక్ మళ్లింపు, అత్యవసర సేవల నిర్వహణ, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్యుత్, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు, ప్రజా సౌకర్యాలకు సంబంధించి వివిధ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో కార్యాచరణ రూపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. శనివారం రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పి. నారాయణ ఉదయం 7 గంటల నుంచి రాజమహేం ద్రవరంలోని పుష్కర్ ఘాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వివిధ సమన్వయ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పుష్కరాల ఏర్పాట్లపై సమగ్ర సమీక్ష చేపట్టనున్నట్లు వెల్లడించారు. గోదా వరి పుష్కరాలను విజ యవంతంగా నిర్వ హించేందుకు అన్ని శాఖలు పరస్పర సమ న్వయంతో ముందస్తు ప్రణాళిక ప్రకారం చర్యలు చేపట్టాలని అధికారులు పేర్కొ న్నారు.

# ఘనంగా కనకదుర్గ అమ్మవారి 20వ వార్షికోత్సవం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** సీతానగరం మండలం కాటవరం గ్రామం నందు గల శ్రీ కనకదుర్గ అమ్మవారి 20వ వార్సికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి గణపతి పూజ మండపారాధన పంచామృతాలు పళ్ళ రసాలు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి విశేష అలంకారములతో అమ్మవారిని కొలువు తీర్చి కుంకుమ పూజ కార్యక్రమం శాస్త్రోక్తంగా చాగంటి దుర్గా మల్లేశ్వర స్వామి ఆధ్వర్యంలో కేసరపల్లి రాము బుల్లి రాణి దంపతులచే పూజా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని లలిత విష్ణు సహస్రనామ పారాయణ నిర్వహించగా సుమారుగా 300 మందికి అన్న సమారాధన నిర్వహించారు.

# ఉద్యోగాల పేరుతో దళారులను నమ్మొద్దు

### ఆత్మహత్యలు పరిష్కారం కాదు : శ్రీనివాస్ నాయక్



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం బొబ్బిలంక గ్రామంలో యూత్ కనెక్ట్ సమావేశాన్ని సీతానగరం ఎస్సై ఎల్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయక్ యువతకు పలు సూచనలు చేశారు. దళారులకు డబ్బులు ఇచ్చి మోసపోవద్దని అయన హెచ్చరించారు. యువత జీవితంలో ఎన్ని సమస్యలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కోవాలే తప్ప ఆత్మహత్యలు దేనికి పరిష్కారం కాదని ఎస్ఐ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా యువతకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

### గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో

# బేత మోహన్ రావు జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం



**గోకవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** స్వర్గీయ బేత మోహన్ రావు జ్ఞాపకార్థం ఆయన అల్లుడు మోటూరి సతీష్ ఆధ్వర్యం లో గోకవరం ప్రభుత్వ ఆసుపత్రిలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులు, వారి సహాయకులతో కలిపి సుమారు 100 మందికి భోజనాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మోటూరి సతీష్ మాట్లాడుతూ తన మామగారి సేవా స్ఫూర్తిని కొనసాగించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. సమాజ సేవలో భాగంగా అవసరమైన వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామలక్ష్మి పాల్గొని నిర్వాహకులను అభినందించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్లు రాయవరపు శ్రీనివాసరావు, అల్లాడ అరుణ కుమారి, పిట్టా అరుణ్ పాల్గొని అన్నదాన కార్యక్రమంలో సేవలందించారు. రోగులు, వారి బంధువులు ఈ సేవా కార్యక్రమాన్ని అభినందిస్తూ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రాజెక్ట్ కాఫీ ఆధ్వర్యంలో

# వేప మొక్కల నాటడం విజయవంతం : అడపా



**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రాజెక్ట్ కాఫీ ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ హరితాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా కోటి మొక్కలు నాటే కార్యక్ర మానికి శ్రీకారం చుట్టినట్లు వైయస్సార్ సిపి నాయకులు అడపా కనకరాజు తెలిపారు. శుక్రవారం మండలంలోని కోటి గ్రామంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రాజెక్ట్ కాఫీ ఆధ్వర్యంలో వెయ్యి వేప మొక్కల నాటే కార్యక్రమం దిగ్విజయంగా పూర్తయినట్లు అడపా తెలిపారు. అదేవిధంగా విజన్ కాఫీ ప్రధాన లక్ష్యం 10మిలియన్ (1 కోటి) వృక్షాలు నాటి, వాటిని సంరక్షించడం ద్వారా పచ్చదనం,కాలుష్య రహిత వాతావరణాన్ని కల్పించడమే అన్నారు. ఈ హరిత కార్యక్రమానికి అడపా సహాయ సహకారాలు ఎనలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంటపాటి దుర్గారావు, విద్యార్థులు,స్వచ్ఛంద సంస్థలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని వేగవంతంగా

# ఖచ్చితత్వంతో పూర్తి చేయాలి : ఆర్డీవో కె.ఆనందరావు

**చాగల్లు, విశ్వం వాయిస్ న్యూస్ :** భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చేపడుతున్న ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, ధృవీకరణ, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) కె. ఆనందరావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం చాగల్లు మండలంలోని పోలింగ్ స్టేషన్ నెం. 112ను తహసీల్దార్ ఎమ్ మెరికమ్మ తో కలిసి ఆర్డీవో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల మ్యాపింగ్, ఇంటింటి ధృవీకరణ, ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పనుల పురోగతిని సమీక్షించారు. పనులను నాణ్యతతో, ఖచ్చితత్వంతో నిర్వహిస్తూ భారత ఎన్నికల సంఘం జారీ చేసిన మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు చేయబడేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులోపు ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎన్యూమరేషన్ ఫారం లు స్వీకరించడం జరిగింది. ఈ పరిశీలనలో చాగల్లు తహసీల్దార్, ఎన్నికల సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY
సువర్ణావకాశం
₹99/- లకే మీ ప్రకటన!
స్థానిక వ్యాపారాన్ని పదిమందికి పరిచయం చేయండి! అత్యంత తక్కువ ధరకే క్లాసిఫైడ్స్.
ఇల్లు అమ్మకాలు / అద్దెలు
వాహనాల అమ్మకం
ట్యూషన్ & & విద్య
ఉద్యోగ అవకాశాలు
సర్వీసు& రిపేర్లు
ఇతర ప్రకటనలు
ఎందుకు విశ్వం వాయిస్?
అత్యంత తక్కువ ధర (₹99 మాత్రమే)
కాకినాడ పరిధిలో విస్తృత ప్రచారం
సోషల్ మీడియాలోనూ ఉచిత ప్రమోషన్
ఇప్పుడే సంప్రదించండి: 9246033999, 7579339999 9246033999 కాకినాడ కార్యాలయం

# కొత్త సినిమా షురూ చేసిన రోషన్ కనకాల

### ఈసారి ఎలాంటి మూవీతో రానున్నాడంటే..



కొన్ని సినిమాలు ప్రేక్షకులను సరికొత్త ప్రపంచంలోకి తీసుకెళ్తాయి. ఫాంటసీ, సైన్స్ ఫిక్షన్, ప్రేమ, మిస్టరీ కలిసిన అలాంటి కొత్త ప్రపంచాన్ని పరిచయం చేయబోతున్న ఓ భారీ కాన్సెప్ట్ సినిమా ఘనంగా ప్రారంభమైంది. మొన్నా మధ్య మోగ్లీ సినిమాతో ప్రేక్షకులను అలరించాడు రోషన్. రోషన్ కనకాల, గహజి ప్రధాన పాత్రల్లో సరికొత్త హై-కాన్సెప్ట్ సై-ఫై ఎంటర్‌టైనర్ అధికారికంగా లాంచ్ అయ్యింది. సత్య, సుదర్శన్, రవి తేజ నన్నిమాల ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రం ద్వారా విజయ్ కె కామిశెట్టి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ప్రముఖ దర్శకుడు విఐ ఆనంద్ వద్ద చీఫ్ అసోసియేట్ డైరెక్టర్, డైలాగ్ రైటర్‌గా ఎన్నో ఏళ్లుగా పనిచేసిన విజయ్, 'టైగర్', 'ఎక్కడికి పోతావు చిన్నవాడా', 'ఒక్క క్షణం', 'డిస్కో రాజా', 'స్వయంభు' వంటి విజయవంతమైన చిత్రాలలో కీలక పాత్ర పోషించారు. ఇప్పుడు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌తో ఆయన దర్శకత్వంతో పాటు స్క్రీన్‌ప్లే, సంభాషణలు అందిస్తున్నారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఫాంటసీ, సైన్స్ ఫిక్షన్ సినిమాల స్థాయిని తన వినూత్న స్టోరీ టెల్లింగ్‌తో మార్చిన విఐ ఆనంద్ అందించిన కథ ఆధారంగా ఈ చిత్రం రూపొందుతోంది. గుత్తా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బాలాజీ గుట్ట, కౌశిక్ రెడ్డి నిర్మిస్తున్న ఈ చిత్రానికి కమలాకర్ ఫిల్మ్ కార్పొరేషన్ సహకారం అందిస్తోంది. ఆసక్తికరమైన కాన్సెప్ట్, భారీ స్థాయి నిర్మాణంతో ఈ చిత్రం సరికొత్త సినిమాటిక్ అనుభూతిని అందించనుంది. కాకతీయ హిల్స్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన సాంప్రదాయ పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ఈ రోజు ఘనంగా ప్రారంభమైంది. హీరో నిఖిల్ ముహూర్తపు షాట్‌కు క్లాప్ కొట్టగా, సినిమాటోగ్రాఫర్ కెకె సెంథిల్ కుమార్ కెమెరాను స్విచ్ ఆన్ చేశారు. విఐ ఆనంద్ స్క్రిప్ట్‌ను చిత్ర బృందానికి అందజేయడమే కాకుండా, ప్రాజెక్ట్‌కు తన శుభాకాంక్షలు అందిస్తూ ప్రారంభ షాట్‌కు దర్శకత్వం వహించారు. ఫాంటసీ, రొమాన్స్, కామెడీ, మిస్టరీ, అత్యాధునిక సైన్స్ ఫిక్షన్ అంశాల కలయికతో రూపొందుతున్న ఈ చిత్రం, ఊహలు, భావోద్వేగాలు, అద్భుతమైన దృశ్యాలతో కూడిన ఒక కొత్త ప్రపంచంలోకి ప్రేక్షకులను తీసుకువెళ్లనుంది. పూర్తి స్థాయి థియేట్రికల్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో ప్రతి మలుపు ప్రేక్షకులను ఆశ్చర్య పరుస్తుందని, ప్రతి భావోద్వేగం చెరగని ముద్ర వేస్తుందని చిత్ర బృందం హామీ ఇస్తోంది. ఈ చిత్రానికి శేఖర్ చంద్ర సంగీతం అందించగా, అన్వేష్ వరాల సినిమాటోగ్రఫీని, చోటా కె ప్రసాద్ ఎడిటర్‌గా, బ్రహ్మ కడలి ప్రొడక్షన్ డిజైనర్‌గా వ్యవహరిస్తున్నారు. తరుణ్ రెడ్డి సహ నిర్మాతగా, వి.ఐ. ఆనంద్, అనూష వేలుస్వామి క్రియేటివ్ ప్రొడ్యూసర్లుగా, బండి భాస్కర్, శైలేంద్ర కుమార్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్లుగా పని చేస్తున్నారు. ప్రీ-ప్రొడక్షన్ పనులు వేగంగా జరుగుతుండగా, రెగ్యులర్ షూటింగ్ త్వరలో ప్రారంభం కానుంది. చిత్ర నిర్మాతలు త్వరలోనే టైటిల్, ఫస్ట్ లుక్, అనేక ఆసక్తికరమైన అనౌన్స్మెంట్స్ చేయనున్నారు.

### అతడు నాలుగేళ్లు ప్రేమిస్తున్నా అని వెంటపడ్డాడు..

# వెంటనే రాఖీ కట్టేశా.. హీరోయిన్ అంజలి..

ఎలాంటి ఫిల్మ్ బ్యాగ్రౌండ్ లేకుండా తెలుగింటి అమ్మాయి ఇండస్ట్రీలో గుర్తింపు తెచ్చుకోవడం అంత సాధారణ విషయం కాదు. ఎన్నో సవాళ్లు, విమర్శలను ఎదుర్కొని.. తనకంటూ ప్రత్యేక ఇమేజ్ క్రియేట్ చేసుకున్న హీరోయిన్స్ చాలా తక్కువ మంది ఉన్నారు. అందులో హీరోయిన్ అంజలి ఒకరు. తెలుగు, తమిళం భాషలలో తనదైన ముద్ర వేసింది. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన ఫస్ట్ లవ్ ప్రపోజల్ గురించి చెప్పుకొచ్చింది. అంజలి టాలీవుడ్ హీరోయిన్ అంజలి గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తమిళ చిత్రాలతో కెరీర్ స్టార్ట్ చేసిన ఆమె.. ఆ తర్వాత ఇండస్ట్రీలో తనదైన ముద్ర వేసింది. గ్లామర్ షో కాకుండా విభిన్న కంటెంట్ చిత్రాలు.. వైవిధ్యమైన పాత్రలు ఎంచుకుంటూ నటిగా ప్రశంసలు అందుకుంది. తెలుగుతోపాటు తమిళంలో స్టార్ హీరోలతో కలిసి పలు బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాల్లో నటించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ అమ్మడు మాట్లాడుతూ తన ఫస్ట్ లవ్ ప్రపోజల్ గురించి బయట బెట్టింది. 2006లో కట్రదు తమిళ్ సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయమైంది అంజలి. మొదటి సినిమాతోనే అధ్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకర్షించింది. దీంతో ఆమెకు తమిళంలో వరుస అవకాశాలు క్యూ కట్టాయి. తెలుగులో కంటే ఎక్కువగా తమిళంలోనే సినిమాలు చేసి గుర్తింపు తెచ్చుకుంది అంజలి. ఎంగేయుమ్ ఎప్పోదుమ్, కలగలప్పు వంటి చిత్రాలు ఆమెకు స్టార్ డమ్ తెచ్చిపెట్టాయి. ఇక షాపింగ్ మాల్ సినిమాతో తెలుగు అడియన్స్ ముందుకు వచ్చిన అంజల తన నటనతో ఆకట్టుకుంది. షాపింగ్ మాల్ తర్వాత తెలుగులోనూ ఆమెకు అవకాశాలు క్యూ కట్టాయి. ముఖ్యంగా సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు సినిమాలో సీత పాత్రలో అంజలి నటన కట్టిపడేసింది. వెంకీ మరదలిగా తన అందం, అభియనంతో అడియన్స్ హృదయాలు గెలుచుకుంది. తెలుగులో చాలా సినిమాలు చేసి హిట్స్ అందుకుంది అంజలి. చివరగా రామ్ చరణ్ నటించిన గేమ్ ఛేంజర్ చిత్రంలో నటించింది. చాలా కాలం గ్యాప్ తర్వాత ఇప్పుడు తమిళంలో మకుటం అనే చిత్రంలో నటిస్తుంది. ఇందులో విశాల్ హీరోగా నటిస్తున్నారు. అంతేకాదు.. ఈ సినిమాతోనే విశాల్ దర్శకుడిగానూ పరిచయం కాబోతున్నారు. ఈసినిమా ప్రమోషన్లలో భాగంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన అంజలి.. తన టీనేజీలో ఎదురైన ప్రేమ సంఘటన గురించి చెప్పుకొచ్చింది. తన క్లాస్ మేట్ ఒకరు 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ప్రేమిస్తున్నానంటూ వెంటపడ్డాడని.. అందుకు ఫుల్ స్టాప్ పెట్టాలని భావించి.. అతడంటే ఇష్టం, ప్రేమ లేదని చెప్పానని అన్నారు. దీంతో అతడు ఒప్పుకోలేదని.. ధైర్యం ఉంటే తనకు రాఖీ కట్టాలని సవాలు విసిరాడని గుర్తు చేసుకుంది. దీంతో వెంటనే రాఖీ తీసుకెళ్లి అతడికి కట్టేశానని.. కోపంతో ఆ రాఖీని తీసిపారేసి వెళ్లిపోయాడని చెప్పుకొచ్చింది. ఆ తర్వాతే అతడు తనకు ఎదురుకాలేదని.. ఇప్పటివరకు తాము కలుసుకోలేదని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం అంజలి చేసిన కామెంట్స్ సోషల్ మీడియాలో వైరలవుతున్నాయి. ముఖ్యంగా అంజలి అప్ కమింగ్ సినిమాల గురించి తెలుసుకోవడానికి అడియన్స్ తెగ ఆసక్తి చూపిస్తున్నారు. ఇటీవల మకుటం సినిమా నుంచి విడుదలైన సాంగ్స్, పోస్టర్స్ ఆకట్టుకున్నాయి.



# వైభవ్ సూర్యవంశీకి బిగ్ షాక్..!

## ఇంగ్లాండ్‌తో చివరి టీ20కి ముందు బిసిసిఐ నుంచి క్లియర్ మెసేజ్?



యువ క్రికెటర్లు వైభవ్ సూర్యవంశీ, అభిషేక్ శర్మ అంతర్జాతీయ టీ20లలో ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నారు. వారి ఐపీఎల్ ప్రదర్శన అద్భుతమైనప్పటికీ, అంతర్జాతీయ స్థాయిలో పరిస్థితులకు తగ్గట్టు ఆడే నైపుణ్యం అవసరమని బీసీసీఐ సూచించింది. కేవలం దూకుడు సరిపోదని, నిలకడైన బ్యాటింగ్‌పై దృష్టి పెట్టాలని క్రికెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. భారీ అంచనాల మధ్య బరిలోకి దిగిన యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఆశించిన స్థాయిలో రాణించలేకపోతున్నాడు. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలం అయ్యాడు. అలాగే అభిషేక్ శర్మ కూడా నాలుగో టీ20లో ఫెయిల్ అయ్యాడు. వైభవ్, అభిషేక్ ఓపెనింగ్ జోడీ పేపర్‌పై స్ట్రాంగ్‌గా కనిపిస్తున్నా.. గ్రౌండ్‌లో మాత్రం ఇప్పటి వరకు తమ ప్రతాపం చూపలేకపోయింది. దీంతో బీసీసీఐ వారిద్దరికీ కీలక సందేశం ఇచ్చినట్లు సమాచారం. కేవలం 15 ఏళ్ల వయసులో అంతర్జాతీయ క్రికెట్‌లో అడుగుపెట్టిన వైభవ్ సూర్యవంశీ తన తొలి మూడు టీ20 ఇన్నింగ్స్‌లలో 13, 15, 14 పరుగులే చేశాడు. మొత్తం 42 పరుగులు మాత్రమే చేసినప్పటికీ, ఐదు భారీ సిక్సర్లు బాది తన సహజమైన దూకుడు ఆటను ప్రదర్శించాడు. అయితే ఐపీఎల్ 2026లో రాజస్థాన్ రాయల్స్ తరఫున 776 పరుగులు, 237కు పైగా స్ట్రైక్‌రేట్‌తో ఆరెంజ్ క్యాప్ గెలుచుకున్న స్థాయికి తగిన ప్రదర్శన మాత్రం అంతర్జాతీయ క్రికెట్‌లో ఇంకా కనిపించలేదు. ఇంగ్లండ్‌తో జరిగిన నాలుగో టీ20లో భారత్ తొమ్మిది వికెట్ల తేడాతో ఓడిపోవడంతో సిరీస్‌ను కూడా కోల్పోయింది. ఈ నేపథ్యంలో అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీల సిక్సర్లు కొట్టే సామర్థ్యం అద్భుతమే. కానీ ఆ దూకుడును పరిస్థితులకు అనుగుణంగా నియంత్రించడం కూడా నేర్చుకోవాలి అని బీసీసీఐ వర్గాలు అభిప్రాయపడినట్లు సమాచారం. సూర్యవంశీ ఇప్పటికే 15 ఏళ్ల 99 రోజుల వయసులో భారత తరఫున అంతర్జాతీయ అరంగేట్రం చేసిన అత్యంత పిన్న వయస్కుడిగా నిలిచి, సచిన్ టెండూల్కర్ రికార్డును అధిగమించాడు. ఐపీఎల్‌లో అతని ప్రదర్శన కూడా అసాధారణమే. ఇప్పటివరకు 23 మ్యాచ్‌ల్లో 1,028 పరుగులు, రెండు సెంచరీలు, ఆరు అర్ధశతకాలు, 96 సిక్సర్లతో అతను తన ప్రతిభను నిరూపించాడు. ఇదిలా ఉండగా వైభవ్‌కు అవకాశం కల్పించేందుకు సంజు శాంసన్‌ను పక్కన పెట్టడంపై భారత మాజీ వికెట్‌కీపర్ పార్థివ్ పటేల్ విమర్శలు చేశారు. గత 11-12 ఏళ్లుగా సంజు నిలకడలేమి కారణంగానే విమర్శలు ఎదుర్కొంటున్నాడని, అయితే కేవలం భావోద్వేగాల ఆధారంగా కాకుండా తార్కికంగా కూడా ఎంపికలు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. వైభవ్‌కు అవకాశం ఇవ్వడం సరైనదే. కానీ సంజును ఎందుకు తప్పించారనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం ఉండాలి అని పార్థివ్ వ్యాఖ్యానించారు. మరోవైపు ప్రపంచ నంబర్-2 టీ20 బ్యాటర్ అభిషేక్ శర్మ కూడా సిరీస్‌లో నిలకడగా రాణించలేకపోయాడు. తొలి రెండు మ్యాచ్‌ల్లో 59, 43 పరుగులు చేసిన అతడు, తర్వాతి రెండు ఇన్నింగ్స్‌ల్లో 10, 16 పరుగులకే పరిమితమయ్యాడు. భారీ షాట్లు ఆడే సామర్థ్యం ఇద్దరిలోనూ ఉన్నప్పటికీ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలంటే దూకుడుతో పాటు పరిస్థితులకు తగ్గట్టు ఇన్నింగ్స్‌ను నిర్మించే నైపుణ్యం కూడా అవసరమని బీసీసీఐ పరోక్షంగా సంకేతాలు ఇచ్చినట్లు క్రికెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.




# చెలరేగిన అభిరథ్.. ఫైనల్‌కు దూసుకెళ్లిన 'ఈ' ఛాంపియన్స్

టీజీ20లీగ్‌లో హైదరాబాద్ 'ఈ' ఛాంపియన్స్ ఫైనల్స్‌కు దూసుకెళ్లింది. కరీంనగర్ డైమండ్స్ తో జరిగిన క్వాలిఫయర్-2 మ్యాచ్‌లో విజయ దుందుభి మోగించింది. 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. 158 పరుగుల లక్ష్యాన్ని కేవలం 15.3 ఓవర్లలో 2 వికెట్లు కోల్పోయి ఛేదించింది. కెప్టెన్ అభిరథ్ రెడ్డి (82; 49 బంతుల్లో 7x4, 5x6) చెలరేగాడు. వికాస్‌రెడ్డి (45; 31 బంతుల్లో 3x4, 3x6) అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన కరీంనగర్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 157 పరుగులు చేసింది. సింహా (38),శుభం శర్మ (31),సాత్విక్ రెడ్డి (28), రాహుల్ రాధేశ్ (28) రాణించారు. ఈ ఛాంపియన్స్ బౌలర్లలో అజయ్ దేవ్ గౌడ్,



షణ్ముఖ అశ్విన్, ప్రణవ్ వర్మ తలో 2 వికెట్లు పడగొట్టగా.. అఖిల్ రాథోడ్ ఒక వికెట్ తీశాడు.

**అభిరథ్ విజృంభణ**

లక్ష్య ఛేదనకు దిగిన హైదరాబాద్ ఈ-ఛాంపియన్స్ ప్రారంభం నుంచే కసి తీరా ఆడింది. వరుస ఫోర్లు, సిక్సర్లతో మైదానాన్ని హోరెత్తించింది. ఓపెనర్లు అభిరథ్, వికాస్ పోటాపోటీగా ఆడుతూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. కరీంనగర్ బౌలర్లకు చుక్కలు చూపించారు. బంతి పడటమే తరువాయి.. బౌండరీ అవతలకే అన్నట్లుగా ఆడారు. అతి ప్రమాదకరంగా మారిన ఈ జోడీని శుభం శర్మ విడగొట్టాడు. జట్టు స్కోరు 124 పరుగుల వద్ద 12.3వ బంతికి భారీ షాట్‌కు ప్రయత్నించిన వికాస్‌రెడ్డి.. బౌండరీ లైన్ వద్ద సింహా చేతికి చిక్కి పెవిలియన్‌కు చేరాడు. అక్కడికి స్వల్ప వ్యవధిలోనే అఖిల్ వేసిన 15వ ఓవర్ చివరి బంతికి అభిరథ్.. సిక్స్ కొట్టే ప్రయత్నంలో రాథోడ్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. చివర్లో వచ్చిన వైష్ణవ్ రెడ్డి (25 నా), యశ్వీర్ (4 నా) కలిసి టార్గెట్‌ను పూర్తి చేశారు. ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌లో ఖమ్మం జట్టుతో హైదరాబాద్ ఈ - ఛాంపియన్స్ తలపడనుంది.

# తొలిరోజు ముగిసిన ఆట..

### 264 పరుగుల వెనకంజలో ఇంగ్లాండ్



భారత్, ఇంగ్లాండ్ మహిళా జట్ల మధ్య లార్డ్స్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో మొదటి రోజు ఆట ముగిసింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 74.5 ఓవర్లలో 285 పరుగులకు ఆలౌటయ్యింది. స్మృతి మంధాన (83), హర్మన్‌ప్రీత్ కౌర్ (58), దీప్తి శర్మ (57) రాణించారు. ఇంగ్లాండ్ బౌలర్లలో సోఫీ ఎక్లిస్టోన్ 3 వికెట్లు పడగొట్టగా.. లారెన్ ఫైలర్, ఇస్సీ వాంగ్, మేడీ విల్లియర్స్ తలో 2 వికెట్లు, లారెన్ బెల్ ఒక వికెట్ తీసింది. అనంతరం తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లాండ్.. తొలిరోజు ఆట ముగిసే సమయానికి కేవలం ఒక్క వికెట్ కోల్పోయి.. 21 పరుగులు చేసింది. క్రాంతి గౌడ్ బౌలింగ్‌లో బీమౌంట్ (2) ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగింది. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి ఇంగ్లాండ్ మహిళల జట్టు 264 పరుగుల వెనుకంజలో ఉంది.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603(146158), viswamvoice@gmail.com